


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు


## సీఎం చంద్రబాబు ప్రతి అడుగు, ప్రతి ఆలోచన ప్రజల కోసమే

- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలన్నీ అమలు చేస్తున్నాం: మంత్రి డోలా

8



### చిల్లిగవ్వ ఇవ్వనివాళ్లు..

## పీ-4పై విమర్శలా?

- ముసుగు రౌడీలు రాజకీయం చేస్తున్నారు..
- ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సామాజిక బాధ్యతగా గతంలో జన్మభూమి.. ఇప్పుడు పీ-4
- బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు
- మామిడి రైతుల సమస్యలు పరిష్కరిస్తా..
- రైతులకు కూటమి ప్రభుత్వంపై నమ్మకముంది
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం

2

# ఆరోగ్యాంధ్ర దిశగా అడుగులు!




- కుప్పం డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనా
- వైద్యారోగ్య రంగంలో ఇదొక గేమ్ ఛేంజర్
- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో టాటా డిజి నెర్వ్ సెంటర్
- రోగుల వ్యక్తిగత వివరాలు ఇక డిజిటల్‌గా నిక్షిప్తం..
- తొలి కేంద్రాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు

3

## అభివృద్ధికి టీడీపీ బ్రాండ్ టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్

- ప్రజలకు దగ్గరగా ఉన్నవారే నాకు దగ్గరగా ఉంటారు
- కుప్పం పార్టీ సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు

2

# డిమాండ్‌కు తగిన పంటలు వేయండి

- మామిడి రైతులు- పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలి
- మామిడి కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని పరిశ్రమలకు ఆదేశం
- అదనపు ధర ఇచ్చిన ప్రభుత్వానికి మామిడి రైతుల ధన్యవాదాలు
- ఉమ్మడి చిత్తూరు మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమలతో సీఎం భేటీ

4

## ఎన్నికల హామీలు 90 శాతం అమలు చేశాం

- కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఆనందం
- అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా సీఎం చంద్రబాబు అడుగులు
- సుపరిపాలనలో- తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల స్పందన అద్భుతం
- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

5

## ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై జగన్ నిర్లక్ష్యం

- సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రాధాన్యం
- తాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళిక
- వారం రోజుల్లో ముఖ్యమంత్రి సమీక్ష
- ప్రాజెక్ట్‌ల సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలి
- ఇరిగేషన్ అధికారులకు మంత్రి నిమ్మల ఆదేశం

6

### బడుగులను బలితీసుకోవడమే

## సామాజిక న్యాయమా జగన్ రెడ్డీ?

- కారు కింద పడిన దళితుడు కాబట్టే అంత లెక్కలేనితనమా
- నేరం చేసి కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై నెపం వెయ్యడం సిగ్గుచేటు
- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ధ్వజం

6

## తోతాపురి మామిడికి మద్దతు ధర

- ఫ్యాక్టరీలు ఇచ్చేదానికి అదనంగా టన్నుకు రూ.4 వేలు ఇస్తున్న ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వం తమను ఆదుకుందని రైతుల హర్షం
- సీఎం చంద్రబాబు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు

5

## హామీలు అమలు చేస్తున్నా.. బురద జల్లుతున్నారు

- ఐదేళ్లలో జగన్ ఒక్క మంచి పని కూడా చేయలేదు
- రూ. 1000 పెన్షన్ పెంచేందుకు జగన్‌కు ఐదేళ్లు పట్టింది
- సొంత పార్టీ కార్యకర్త కారు కిందపడి చనిపోయినా పట్టించుకోలేదు
- అలాంటి జగన్‌కు రాష్ట్ర ప్రజలపై బాధ్యత ఎలా ఉంటుంది
- సుపరిపాలన తొలిఅడుగులో మంత్రి గొట్టిపాటి రవికుమార్

6

## మెప్మా ఆర్పీలకు ప్రభుత్వం వరం

- మూడేళ్ల కాలపరిమితి జీవో నిలిపివేత
- ప్రభుత్వ నిర్ణయంతో ఆర్పీల్లో ఆనందోత్సాహాలు
- పురపాలక శాఖ మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపిన వైనం
- ఆర్పీల ఆదాయం రెట్టింపే సీఎం చంద్రబాబు సంకల్పం: మంత్రి నారాయణ
- గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసింది: పల్లా

7

చైతన్యరథం

# చిల్లిగవ్వ ఇవ్వనివాళ్లు..

# పీ-4పై విమర్శలా?



- ముసుగు రౌడీలు రాజకీయం చేస్తున్నారు..
- ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సామాజిక బాధ్యతగా గతంలో జన్మభూమి.. ఇప్పుడు పీ-4
- బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు
- మామిడి రైతుల సమస్యలు పరిష్కరిస్తా..
- రైతులకు కూటమి ప్రభుత్వంపై నమ్మకముంది
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం

కుప్పం(చైతన్య రథం):చిల్లిగవ్వ ఇవ్వనివారు పీ-4 విధానాన్ని విమర్శిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. పేదరికం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ముందుకెళ్తుంటే.. దాన్ని అడ్డుకునేందుకు కొందరు రకరకాల విమర్శలు చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై స్పందించారు. "పేదల్ని ఆదుకునేందుకు మార్గదర్శకుల్ని అన్వేషిస్తుంటే ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ వనరుల్ని దోచుకోవడం తప్ప చిల్లిగవ్వ ఖర్చు పెట్టనివాళ్లు రాజకీయాలు చేస్తున్నారు. సామాజిక బాధ్యత కింద సమాజానికి ఏదైనా చేస్తూనే ఉండాలి. గతంలో జన్మభూమి పిలుపునిచ్చాను. ఇప్పుడు పీ-4 పేరిట కార్యక్రమం చేపట్టాం. గతంలో నేను చేసిన సాయంతో బాగా చదువుకుని అమెరికాకు వెళ్లి డబ్బులు సంపాదించిన వ్యక్తులు ఇప్పుడు మార్గదర్శకులుగా మారుతున్నారు. కుప్పం నియోజకవర్గంలోని తిమ్మరాజుపల్లి గ్రామ పేదలను పీ-4 ద్వారా ఆదుకుంటామని ఓ కుటుంబం ముందుకొచ్చింది. ఈ స్ఫూర్తినే నేను కోరుకుంటున్నాను. ప్రజలు సహకరిస్తుంటే.. కొందరికి నచ్చడం లేదు. కానీ ప్రభుత్వం తనపని తాను చేసుకునిపోతూనే ఉంటుంది. ఆర్థిక అసమానతలు తగ్గించి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే మా లక్ష్యం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు

"బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టంలేదు.కొందరు దీనిపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారు. తెలంగాణలో చాలా ప్రాజెక్టులకు నేనే శంకుస్థాపనలు చేశా. గోదావరిలో నీళ్లు ఎగువన ఉన్న రాష్ట్రాలు, దిగువన ఉన్న రాష్ట్రాలూ వినియోగించుకోవచ్చు. రెండు వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఆ నీటిని వాడుకుంటే రెండు రాష్ట్రాలకూ ప్రయోజనం. గోదావరిపై తెలంగాణ కట్టిన ప్రాజెక్టులను నేను వ్యతిరేకించలేదు. రాబోయే రోజుల్లో అతిపెద్ద సవాలు ఆరోగ్యమే. పేదలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా అత్యాధునిక సౌకర్యాలనూ పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కుప్పంలో టాటా భాగస్వామ్యంతో డీజీ నెర్వ్ సెంటర్ ప్రారంభించాం. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాం. నా నియోజకవర్గం కుప్పంలో ఇంటింటికీ ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించా. తెలుగుదేశం పార్టీకి ఓ యంత్రాంగం ఉంది. మాది కేడర్ బేస్డ్ పార్టీ. నెల రోజులపాటు జరిగే కార్యక్రమంలో లీడర్లు.. కేడర్ అంతా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తారు. అలాగే లోటుపాట్లు ఏమైనా ఉన్నా.. తెలుసుకుంటారు" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## మామిడి రైతును ఆదుకుంటాం

"కూటమి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తోంది. సమర్థవంతంగా సమస్యల్ని పరిష్కరిస్తాం. తల్లికి వందనం పథకాన్ని ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. ఒక్క కుటుంబానికి రూ.1.05 లక్షలు లబ్ధి కలిగింది. పేదల సేవలో ద్వారా 64 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. ఏడాదికి 34 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. ముందుగా చెప్పినట్టే ఏప్రిల్ నెలనుంచే పెంచిన పెన్షన్లు ఇచ్చాం. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఇవ్వలేమని నానా యాగీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూరికార్డులు తారుమారు చేసేశారు. ప్రజలు చేస్తున్న 10 ఫిర్యాదుల్లో 8 భూవివాదాలవే ఉంటున్నాయి. బ్లాక్ చెయిన్ ద్వారా ఈ సమస్యను సరిచేస్తున్నాం. గతంలో ఆంధ్రప్రదేశ్ అత్యుత్తమ ల్యాండ్ రికార్డులు నిర్వహించిన రాష్ట్రం. మంచి రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం నాశనం చేసింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకుంటోంది. గతంలో ఎప్పుడైనా మామిడికి అదనంగా రూ.4 ఇచ్చి కొనుగోలు చేశారా..? ఈసారి దిగుబడి బాగా వచ్చింది, అంతర్జాతీయ మార్కెట్లో సమస్య ఏర్పడింది. పండించిన పంటకు విలువ జోడింపు, ఫుడ్ ప్రాసెసింగ్ చేయాల్సి ఉంది. మామిడి రైతులకున్న సమస్యలను పరిష్కరిస్తాం. పల్ప్ కంపెనీలు సిండికేట్ అయ్యాయనీ అంటున్నారు. దీన్ని సెట్ చేస్తాం. శవరాజకీయాలు చేసిన వారు ఇప్పుడు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారు. మామిడి రైతుల సమస్యలను మేం పరిష్కరిస్తాం.. మాపై రైతులకు నమ్మకం ఉంది. గతంలో డ్రిప్ ఇరిగేషనుకు నిధులు ఇచ్చారా..? ఏనాడైనా హార్టీకల్చర్ సాగును పట్టించుకున్నారా..? ఇప్పుడు ఏదేదో మాట్లాడితే రైతులు నమ్మరు. అన్నదాత సుఖీభవకు మేం రూ.20 వేలు ప్రకటించాం. గత ప్రభుత్వం రూ.7 వేలే ఇచ్చింది" అని చంద్రబాబు వివరించారు.

## ఫేక్ ప్రచారం.. ఫేక్ రాజకీయం..

"ఫేక్ ప్రచారాలతో రాజకీయాలను దిగజారుస్తున్నారు. కరుడుగట్టిన నేరస్తులు ఆర్థిక ఉగ్రవాదుల్లా అవినీతి చేశారు. వాళ్ల కార్యకర్త వాళ్ల కారు కిందపడితే మానవత్వంతో ఆస్పత్రికి తీసుకెళ్లాలి. సామాజిక స్పృహతో వ్యవహరించి ప్రమాదానికి గురైన వ్యక్తిని ఆస్పత్రికి తీసుకెళ్లాలి. కనీసం నిలబడకుండా, అతని మనుషులు ప్రమాదానికి గురైన వ్యక్తిని కుక్కపిల్లలా పక్కన పడేసి పోయారు. మృతుడి భార్యను పిలిపించి బెదిరించి రాజకీయ ప్రకటనలు చేయిస్తున్నారు. రాజకీయ ముసుగు వేసుకున్న రౌడీల్లా అరాచకాలు చేస్తున్నారు. ఇలా అరాచకాలు, అక్రమాలు చేస్తూ రాష్ట్రానికి పెనుసవాలుగా మారుతున్నారు. ఇలాంటి వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వారిని దూరంగా పెట్టాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

---

# అభివృద్ధికి టీడీపీ బ్రాండ్

# టీడీపీకి కార్యకర్తలే బ్రాండ్

- ప్రజలకు దగ్గరగా ఉన్నవారే నాకు దగ్గరగా ఉంటారు
- కుప్పం పార్టీ సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు

కుప్పం (చైతన్య రథం): ఇకపై ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో కార్యకర్తలు భాగస్వాములు కావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. కుప్పం నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 'సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటి ప్రచారం' కార్యక్రమ నిర్వహణపై కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. "పొలిటికల్ గవర్నెన్స్ చేపడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీరంతా పాలుపంచుకోవాలి. నేను ప్రభుత్వ పనితో సమానంగా పార్టీ కోసం పని చేస్తున్నాను. పనులు చేయడం ఎంత ముఖ్యమో.. చేసిన పనిని చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. నేను మొదటిసారి కుప్పానికి వచ్చినప్పటి కంటే ఇప్పుడు ఎంతో మార్పు వచ్చింది. సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటి ప్రచార కార్యక్రమం మొదలు పెట్టాం. ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు.. దాన్ని ప్రజలకూ తెలియ చెప్పాల్సిన బాధ్యతా ఉంది. గత పాలకులు అరాచకాలుచేసి 11కు పడిపోయారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ అని చెప్పాం. హామీలిచ్చిన విధంగా పని చేస్తున్నామని ప్రజలకు చెప్పాలి. కార్యకర్తలు ఇంటింటి వెళ్లి ప్రచారం చేసేట ప్పుడు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దండి. గత ప్రభుత్వం పెన్షన్లల్లో కోత పెట్టింది. మనం అర్హులందరికీ పెన్షన్లు ఇస్తున్నాం. అభివృద్ధికి బ్రాండ్ టీడీపీ అయితే.. టీడీపీకి బ్రాండ్ కార్యకర్తలే. నేతలు అటూ ఇటూ మారతారు కానీ కార్యకర్తలే శాశ్వతంగా ఉంటారు. డబుల్ సంక్షేమం చేస్తున్నాం. ఫలితం కూడా డబుల్‌గానే ఉండాలనే లక్ష్యంతో కేడర్ పని చేయాలి. కుప్పంలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులే. అవి కూడా ఏసీ బస్సులే ఉండేలా చేస్తాం. కుప్పంలో 100 శాతం సోలార్ రూఫ్ టాప్ చేయించాలి. కుప్పానికి ఎయిర్ పోర్టు రాబోతోంది. అభివృద్ధిని అడ్డుకోవద్దు. కుప్పం అభివృద్ధికి ప్రజల సహకారం కూడా కావాలి. మల్లప్ప కొండ,నన్యాల్ వంటివాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేస్తున్నాం.హంద్రీ-నీవా నీళ్లు వస్తున్నాయి. భవిష్యత్తులో కుప్పంలో కరవు అనేదే లేకుండా చేస్తాం. ప్రజలకు మంచి జరిగితే టీడీపీ కార్యకర్తే గుర్తుకు రావాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## టీడీపీ కార్యకర్తకి మంచి పేరు శాశ్వతం కావాలి

"ప్రజలకు దగ్గరైన వారు నాకుదగ్గరగా ఉంటారు. ప్రజల్లో చెడ్డ పేరుంటే నమస్కారం పెట్టి పక్కన పెట్టేస్తాను. కుప్పంలోనే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ఇదే ఫార్ములా. టీడీపీ కుటుంబ సభ్యులకు సమాజంలో శాశ్వతంగా మంచి పేరు ఉండాలి. పార్టీ కోసం పని చేసిన వారికి.. గత ప్రభుత్వంలో ఇబ్బందులు పడ్డ వారికి ప్రయార్టీ ఇవ్వాలి.టీడీపీది పెద్ద సైన్యం. ఎవరి పరిధిలో వారు చేస్తే అద్భుతాలు సాధించగలం. రాబోయే నెల రోజుల్లో 100 శాతం ఇంటింటికి ప్రచారం చేయాలి. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ 5-6శాతం పెరగాలి. లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడతాం" అని టీడీపీ అధినేత వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# ఆరోగ్యాంధ్ర దిశగా అడుగులు!

- కుప్పం డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనా
- వైద్యారోగ్య రంగంలో ఇదొక గేమ్ ఛేంజర్
- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో టాటా డిజి నెర్వ్ సెంటర్
- రోగుల వ్యక్తిగత వివరాలు ఇక డిజిటల్‌గా నిక్షిప్తం..
- తొలి కేంద్రాన్ని ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు నాయుడు



కుప్పం (చైతన్య రథం): రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలతో అనుసంధానం చేసే తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్ కుప్పంలో ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని తొలి డిజిటల్ నెర్వ్ సెంటర్‌ను కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఆవిష్కరించారు. పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా రోగుల వైద్య రికార్డులను ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో అనుసంధానించారు. వైద్యారోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలను డిజినెర్వ్ సెంటర్‌తో అనుసంధానించారు. అనంతరం పీహెచ్‌సీలకుచెందిన హెల్త్‌ఆఫీసర్లతో వర్చువల్‌గా చంద్రబాబు మాట్లాడారు. వైద్య సేవల్ని మరింత విస్తృతం చేసేందుకు వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు సూచనలు జారీ చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ "రెండో దశలో చిత్తూరు జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తాం. ఆ తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తాం. ఆయుష్మాన్ భారత్‌తోపాటు ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని కూడా సమన్వయం చేస్తాం. వ్యక్తుల హెల్త్ హిస్టరీని డిజిటలైజ్ చేయడంతోపాటు.. మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రణాళికలు చేస్తున్నాం. కుప్పంలో అమలు చేస్తున్న డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రపంచానికే నమూనాగా మారుతుంది. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా వైద్యరంగంలో అత్యుత్తమ సాంకేతికతను సమన్వయం చేస్తాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లాంటి ఆధునిక పరిజ్ఞానాన్ని కూడా దీనికి అనుసంధానిస్తాం. డిజినెర్వ్ సెంటర్‌తో ఏఎన్ఎంలు, అంగన్వాడీలతోనూ అనుసంధానించాలి" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## టెక్నాలజీతో వైద్య ఖర్చులు తగ్గించండి

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి వైద్య ఖర్చులు తగ్గించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. బడ్జెట్‌లో వైద్యారోగ్యానికి రూ.19 వేల కోట్ల ఖర్చవుతోందని, టెక్నాలజీ వినియోగం ద్వారా దీన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. "డేటా లేక్ ద్వారా, డేటా కలెక్షన్ ద్వారా వ్యక్తులకు అందించాల్సిన చికిత్సకు అవసరమైన ఔషధాలను కూడా అందించొచ్చు. ప్రివెంటివ్ హెల్త్, రియల్ టైమ్ మానిటరింగ్‌లాంటి అంశాలను పరిశీలించాలి. కాస్ట్ ఎఫెక్టివ్ వేరబుల్స్ ద్వారా గర్భిణుల ఆరోగ్యాన్ని నిరంతరం తనిఖీ చేసేలా కార్యాచరణ చేపట్టండి. మొబైల్ మెడికల్ యూనిట్స్ ద్వారా ప్రతీ మూడు నెలలకూ రక్త పరీక్షలు నిర్వహించాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## దశలవారీగా రాష్ట్రంలో డిజి నెర్వ్ సెంటర్ సేవలు

కుప్పం నియోజకవర్గంలో ఏర్పాటైన రాష్ట్రంలోని తొలి డిజి నెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఆస్పత్రులు, ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలు అనుసంధానమయ్యాయి. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలోని 13 ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలనుంచి డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు ప్రజలు వినియోగించుకోనున్నారు. డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఏరియా ఆస్పత్రి- 13 పీహెచ్సీలు, 92 విలేజ్ హెల్త్ సెంటర్లను అనుసంధానించారు. వ్యక్తిగత వైద్య రికార్డుల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండేలా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలు అందించనుంది. సకాలంలో రోగ నిర్ధారణ, వైద్య నిపుణుల అప్పాయింట్మెంట్, వ్యక్తిగత కౌన్సిలింగ్ తదితర సేవల్ని డిజిటల్ నెర్వ్ సెంటర్ అందించనుంది. వర్చువల్ విధానంలోనూ రోగికి వైద్య నిపుణుల్ని అందుబాటులోకి తీసుకువచ్చి చికిత్స అందించే వెసులుబాటు కలుగనుంది. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలు, ప్రైవేటు ఆస్పత్రులతో అనుసంధానం కూడా నెర్వ్ సెంటర్ ద్వారా చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. రోగనిర్ధారణ, ఆరోగ్య సేవలు, స్క్రీనింగ్ టెస్టులు తదుపరి అంశాలు కూడా ఫాలో అప్ ఉండేలా డిజి నెర్వ్ సెంటర్ ద్వారా రోగులకు సేవలు అందుతాయి. ప్రజారోగ్యానికి సంబంధించి అన్ని వివరాలను ఒక్కచోట చేర్చేలా డిజి నెర్వ్ సెంటర్ తొలివిడతగా కుప్పంలోనూ, రెండో దశలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా డిజిటల్ నెర్వ్ సెంటర్ సేవలను అందుబాటులోకి తేవాలని ప్రణాళిక రూపొందించారు.










# డిమాండ్‌కు తగిన పంటలు వేయండి

కుప్పం (చైతన్య రథం): మామిడి రైతులు పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కుప్పంలోని తన నివాసంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమల ప్రతినిధులు, ప్రాసెసింగ్ యూనిట్లతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. రైతులనుంచి తక్షణం మామిడి కొనుగోలుచేసి వారిని ఆదుకోవాలని ప్రాసెసింగ్, పల్ప్ పరిశ్రమలను సీఎం ఆదేశించారు. అదే సమయంలో పల్ప్ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. మామిడి రైతులకు భవిష్యత్తులోనూ ఎలాంటి సమస్యా లేకుండా ప్రభుత్వం వైపునుంచి కార్యాచరణ చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటి వరకూ 1.12 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు జరిగిందని ఇంకా 1.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఉత్పత్తి ఇంకా రావాల్సి ఉందని సమావేశంలో అధికారులు సీఎంకు వివరించారు. మరోవైపు ఆర్డర్లు లేవని, నిల్వ చేసుకోడానికి స్థలం లేదని పల్ప్ పరిశ్రమలు మామిడిని కొనుగోలు చేయటం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. కొన్నిచోట్ల అన్ లోడింగ్ కోసమే 3-4 రోజుల సమయం పడుతోందని ముఖ్యమంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన సీఎం తక్షణం ఉత్పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రల ప్రతినిధులకు సూచించారు. మరోవైపు పాకిస్తాన్, ఆఫ్రికన్ దేశాల్లో దిగుమతి సుంకాలు లేవని, యూరోపియన్ దేశాల్లో దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉన్నాయని మ్యాంగో పల్ప్ పరిశ్రమలు, ఎగుమతిదారులు సీఎంకు తెలిపారు. సుంకాలు తగ్గించేలా ఆయా దేశాలను ఒప్పించేందుకు కేంద్రంతో మాట్లాడాలని కోరారు. అలాగే మ్యాంగో పల్ప్‌పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతంనుంచి 5 శాతానికి తగ్గించేలా మాట్లాడాలని సీఎంకు విన్నవించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జీఎస్టీ తగ్గింపుపై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని.. మరోమారు దీనిపై మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎకరాకు 6-12 టన్నులమేర మామిడి ఉత్పత్తి వచ్చిందని రైతులకు మంచి ధర రావాలని, అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమకు వయబిలిటీ రావాల్సిఉందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మూడు రోజుల పాటు మ్యాంగో జ్యూస్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషకాహారంగా గుడ్డును అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ అంశంపై అధ్యయనం చేసి తదుపరి ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు.

- మామిడి రైతులు- పల్ప్ పరిశ్రమ కలిసి పనిచేయాలి
- మామిడి కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని పరిశ్రమలకు ఆదేశం
- అదనపు ధర ఇచ్చిన ప్రభుత్వానికి మామిడి రైతుల ధన్యవాదాలు
- ఉమ్మడి చిత్తూరు మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమలతో సీఎం భేటీ





## అంతర్జాతీయ ప్రమాణాలతో మామిడి పండించండి

మామిడి పంటలో ఎరువులు, పురుగుమందులు వాడకుండా అత్యుత్తమ విధానాలను అనుసరించాలని సీఎం చంద్రబాబు రైతులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రం నేచురల్ ఫార్మింగ్ దిశగా అడుగులేస్తోందని.. మ్యాంగో రైతులు క్రమశిక్షణతో ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించాలన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెస్టింగ్, ట్రేసింగ్, సర్టిఫికేషన్ వచ్చిందని .. మన ఉత్పత్తులు అమ్ముడు పోవాలంటే ప్రపంచ ప్రమాణాలు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రాసెసింగ్ పరిశ్రమలు వారి సామర్థ్యానికి తగినట్టుగా రైతులనుంచి మామిడి కొనుగోలు చేయాలని.. అప్పుడే రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. ఎలాంటి వెయిటింగ్ లేకుండా మామిడి రైతులకు రూ.8 ధర చెల్లించి కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొందరు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వారి మాయలో పడొద్దని సీఎం రైతులకు హితవు పలికారు.







## ప్రజలకు పెద్ద దిక్కు!

ప్రజలెంత కష్టంలోవున్నా పరదాల మాటునుంచే పాలన సాగించిన అసమర్థ అధినేతను ఐదేళ్లు భరించింది ఏపీ. కాలమెప్పుడూ ఒకే తీరున ఉండదు. ఏపీకీ మంచి కాలమొచ్చింది. ఇప్పుడు రాష్ట్రాధినేతను కలవాలంటే.. నియోజకవర్గ నేతను కలిసినంత ఈజీ. ఎందుకంటే -ప్రజలు కనిపిస్తే తాను ముఖ్యమంత్రినన్న స్పృహ చంద్రబాబుకే ఉండదు. జనంలోకి వెళ్లిపోతారు. జనంమధ్య ఉండాలనుకుంటారు. జనంతో కలిసిపోవాలనుకుంటారు. రాష్ట్ర ప్రజలు ఆయన ప్రాణం.
అందుకే -రాష్ట్ర ప్రజలకూ ఆయనంటే ప్రాణం. కలిసి కష్టం చెప్పుకున్నా, అర్జీగా విన్నవించుకున్నా.. తప్పక పరిష్కారం దొరుకుతుందన్న నమ్మకం జనానిది. అందుకే -చంద్రబాబు కనిపిస్తే చాలు ఇంటి పెద్ద కనిపించినంత ఆనందం. ఇదిగో ఇలా కష్టాలు చెప్పుకుని.. ఉపశమనం పొందాలని తాపత్రయం. నువ్వు జనం మనిషివి సామీ!







# ఎన్నికల హామీలు 90 శాతం అమలు చేశాం

- కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఆనందం
- అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా సీఎం చంద్రబాబు అడుగులు
- సుపరిపాలనలో- తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల స్పందన అద్భుతం
- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



టెక్కలి (చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని గురువారం టెక్కలి నియోజకవర్గం టెక్కలి మండలం చాకిపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు రెండో రోజు కార్యక్రమంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ పథకాలను అందించామని ప్రజలకు తెలిపారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి అంశాలను వివరించారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నామని, ఉచిత బస్సుతో ఆటో డ్రైవర్లు నష్టపోకుండా వారికి కూడా ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఇంటింటికీ సంక్షేమం, వాడవాడల అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తోందన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 90 శాతం అమలు చేశామని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా 64 లక్షల మందికి పింఛన్ల కింద సంవత్సరానికి రూ.34 వేల కోట్లు అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకార భరోసా కింద రూ.250 కోట్లు ఇచ్చామని, తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది లబ్ధిదారులకు పథకం అందచేశామన్నారు. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, 16,347 ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి వాటి పరీక్షలు పూర్తిచేశామని, మరి కొద్ది రోజుల్లో నియామక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. 204 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్ల కింద రూ.4 వేలు, దివ్యాంగ పింఛన్ల కింద రూ.6 వేలు, డయాలసిస్ రోగులకు రూ.10 వేలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేల చొప్పున పింఛన్లు అందిస్తున్నామన్నారు. ఈ నెలలోనే కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు ఇస్తుందని. అదే రోజున రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా రైతులకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.

***మానవత్వం లేని వ్యక్తికి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు***

పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి మానవత్వం లేదని, అలాంటి వ్యక్తికి రాష్ట్ర రాజకీయాల్లో ఉండే అర్హత లేదని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో మద్యం అమ్మకాల్లో అవినీతికి పాల్పడి రూ.3,200 కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. భూ సర్వే పేరుతో రాష్ట్రంలో భూ సమస్యలు సృష్టించారని, వాటన్నింటినీ పరిష్కరిస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ తొలగించిన 3 లక్షల పింఛన్లను తిరిగి మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలో రూ.10 లక్షలు కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. సమర్థుడైన ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో పెట్టుబడిదారులు రాష్ట్రానికి వస్తున్నారన్నారు. గత ప్రభుత్వం దుర్మార్గమైన పాలన కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు వెనుకంజ వేశారన్నారు.

## సుపరిపాలనతో సంక్షేమం, అభివృద్ధి పరుగులు

**- కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



కె.గంగవరం (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు తీస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా డా. బీఆర్ అంబుద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె. గంగవరం మండలంలోని కుందూరు, అద్దంపల్లి గ్రామాల్లో ఇంటింటా విస్తృత ప్రచారం చేసి ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రజల అభిప్రాయాలు మై టీడీపీ యాప్‌లో పొందుపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. రూ.4000కు పెన్షన్ పెంపు, అన్న క్యాంటీన్ల ప్రారంభం, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం పథకాలను అమలు చేయడం చేశామన్నారు. అంతేకాకుండా మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయులు పోస్టులు కూడా భర్తీ చేస్తున్నారన్నారు. అదేవిధంగా త్వరలోనే యువతకు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. ఆగస్ట్ 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకం అమల్లోకి తీసుకువస్తున్నామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కూడా అమలు చేస్తామన్నారు. వైసీపీ నాయకులు కావాలనే ప్రజల్లోకి వచ్చి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వాటిని ప్రజలు తిప్పి కొట్టాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, క్లస్టర్లు, కుటుంబ సాధికార సారథులు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో పోలవరం పరుగులు

- జగన్ హయాంలో ఇరిగేషన్ నిర్వీర్యం
- ప్రాజెక్టుల నిర్వహణకు ఏడాదిలోనే రూ.700 కోట్లు
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- పుష్కర ఎత్తిపోతల పథకం మోటార్లు ఆన్ చేసిన మంత్రి



సీతానగరం (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇరిగేషన్ రంగాన్ని నిర్వీర్యం చేశారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తూర్పుగోదావరి జల్లా సీతానగరంలో గురువారం పుష్కర ఎత్తిపోతల పథకం మోటార్లు ఆన్ చేసిన మంత్రి నిమ్మల గోదావరికి జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో మొత్తం 7 లక్షల కోట్ల బడ్జెట్ ఉంటే రూ. 70 వేలకోట్ల రూపాయలు ఇరిగేషన్ రంగానికి ఖర్చు చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో రూ12 లక్షల కోట్లు బడ్జెట్‌లో రూ.32వేల కోట్లు మాత్రమే ఇరిగేషన్ రంగానికి కేటాయించారన్నారు. ఈ రంగంలోనే జగన్ రెడ్డి రూ.18 వేలకోట్ల బకాయిలు పెట్టి వెళ్లాడు. నాడు టీడీపీ పాలనలో 1040 లిఫ్ట్ స్కీమ్‌ల ద్వారా 8 లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తే, వైసీపీ హయాంలో 450 లిఫ్ట్ స్కీమ్స్‌ను మరుగున పడేసి 4 లక్షల ఎకరాలను బీడు భూములుగా మార్చారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే రూ.700 కోట్ల రూపాయలను ప్రాజెక్టుల నిర్వహణకు ఖర్చు చేస్తే, వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయు కూడా ఖర్చు చేయకుండా ప్రాజెక్టులను పాడుబెట్టిందని మంత్రి నిమ్మల దుయ్యబట్టారు.

**పోలవరం పరుగులు**

వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో అసలు ఎప్పటికీ పూర్తవ్వదు అనుకున్న పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వంలో పరుగులు పెట్టిస్తున్నాం. 2027 చివరి నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేస్తున్నాం. వరదల్లో కూడా పోలవరం పనులు ఆగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకున్నాం. గత వైసీపీ ప్రభుత్వం ఉత్తరాంధ్రపై మొసలి కన్నీరు కార్చేది. పోలవరం ఎడమ కాలువ పనుల్లో వైసీపీ ప్రభుత్వం ఒక్క తట్ట మట్టి కూడా తీయలేదు.

**శరవేగంగా హంద్రీనీవా పనులు**

పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డికి, జగన్‌కి బనకచర్ల ప్రాజెక్ట్‌పై, ఇరిగేషన్ రంగంపై మాట్లాడే కనీస అర్హత లేదు. వైసీపీ హయాంలో రాయలసీమకు సాగు, తాగునీరు అందించే హంద్రీనీవా మోటార్లకు బిల్లులు కూడా ఇవ్వలేదు. గాలేరు నగరి ప్రాజెక్టులో జాతీయ హరిత ట్రిబ్యునల్ రూ. 100 కోట్ల జరిమానా వేసిందంటే అదంతా పెద్దిరెడ్డి నిర్వాకం వల్లే. నాడు అటవీ శాఖ మంత్రిగా ఉండి పెద్దిరెడ్డి ఎందుకు పర్యావరణ అనుమతులు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక హంద్రీనీవా పనులు శరవేగంగా జరుగుతున్నాయని రాయలసీమ ప్రజలు అంటున్నారు. వైసీపీ హయాంలో ఇసుక దోపిడీ, లిక్కర్ దోపిడీ, మొత్తం దోపిడీల మయమే. రప్పా రప్పా నరుక్కుంటూ పోతాం అంటే, ఉన్న 11 సీట్లలో, జనాలు ఒక్క సీటు కూడా మిగల్చరు. జగన్ హయాంలో వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక పరిస్థితిని సీఎం చంద్రబాబు తిరిగి గాడిన పెడుతున్నారని మంత్రి నిమ్మల తెలిపారు.

## తోతాపురి మామిడికి మద్దతు ధర

- రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
- ఫ్యాక్టరీలు ఇచ్చేదానికి అదనంగా టన్నుకు రూ.4 వేలు ఇస్తున్న ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వం తమను ఆదుకుందని రైతుల హర్షం
- సీఎం చంద్రబాబు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు

అమరావతి (చైతన్యరథం): కష్టకాలంలో మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. రాష్ట్రస్థాయిలో తోతాపురి రకం మామిడికి మద్దతు ధరను ప్రకటించిన విషయం తెలిసిందే. పంట కోత దశలోనే తోతాపురి రకానికి టన్నుకు మద్దతు ధర 12 వేల రూపాయలుగా నిర్ణయించింది ప్రభుత్వం. ఇందులో మామిడి జ్యూస్ ఫ్యాక్టరీలు 8 వేల రూపాయలను మామిడి రైతులకు అందజేస్తాయి. మరో నాలుగు వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే పల్ప్ ఫ్యాక్టరీలు సిండికేట్ అయి మామిడి పంట దిగుబడి ఎక్కువ ఉన్న కారణంగా కిలో 8 రూపాయలకు బదులు 2.5, 3, 3.5 రూపాయలకు కొనుగోలు చేస్తామని పలు కంపెనీలు రైతులకు నరకం చూపిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇబ్బందులకు గురవుతున్న మామిడి రైతులకు ప్రభుత్వం కిలోకు అదనంగా 4 రూపాయలు అందచేసి కొండంత అండగా నిలిచింది. లబ్ధిపొందిన రైతులు ప్రభుత్వం పనితీరుపై, అదనపు ధరపై ఆలోచించి, అది కార్యరూపం దాల్చేలా చర్యలు చేపట్టినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మద్దతు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు ఆత్మహత్యే శరణ్యం అన్న సమయంలో ప్రభుత్వం చేయూత ఇవ్వటం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# హామీలు అమలు చేస్తున్నా.. బురద జల్లుతున్నారు

- ఐదేళ్లలో జగన్ ఒక్క మంచి పని కూడా చేయలేదు
- రూ. 1000 పెన్షన్ పెంచేందుకు జగన్‌కు ఐదేళ్లు పట్టింది
- సొంత పార్టీ కార్యకర్త కారు కిందపడి చనిపోయినా పట్టించుకోలేదు
- అలాంటి జగన్‌కు రాష్ట్ర ప్రజలపై బాధ్యత ఎలా ఉంటుంది
- సుపరిపాలన తొలి అడుగులో మంత్రి గొట్టిపాటి రవికుమార్

మార్కాపురం (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే మేనిఫెస్టోలో పేర్కొన్న అనేక హామీలను అమలు చేసిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నా సరే.. ప్రజా సంక్షేమం కోసం ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తున్నా మని స్పష్టం చేశారు. వాస్తవం ఇలా ఉంటే మరో వైపు వైసీపీ నేతలు అబద్ధాలు, అసత్య ప్రచారాలతో కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి... సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఏలూరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి... ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించి, అందుతున్న ప్రయోజనాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు. పేదలకు ఇచ్చే సామాజిక భద్రతా పెన్షన్‌ను వెయ్యి రూపాయలు పెంచడానికే జగన్ ఁ ఐదేళ్లు పట్టిందని... రాష్ట్ర ప్రజలపై ఆయనకు ఉన్న ప్రేమకు ఇంతకంటే నిదర్శనమేమి కావాలని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. రోడ్డుపై వెళ్తుంటే ఏదైనా ప్రమాదం జరిగితే...



ఎవరైనా ఆగి బాధితులకు సహాయం చేస్తారన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం సొంత పార్టీ కార్యకర్త... తన కారు కింద పడి నలిగి పోయినా.... బాధ్యత లేకుండా క్షతగాత్రుడిని రోడ్డు పక్కన పడేసి, అతని మరణానికి కారణమయ్యాడని ఆరోపించారు. అటువంటి జగన్మోహన్ రెడ్డికి ఇక రాష్ట్ర ప్రజలపై బాధ్యత ఎలా ఉంటుందని ప్రశ్నించారు.

### ఒకే ఒక్క సంతకంతో....

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో సంక్షేమానికి నూతన అధ్యాయం మొదలయ్యిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం ఒకే ఒక సంతకంతో రూ.3 వేల పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచారని తెలిపారు. దివ్యాంగులకు రూ.6,000, శాశ్వతంగా మంచానికే పరిమితమైన రోగులకు నెలకు రూ.15,000 అందిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 64 లక్షల పెన్షనర్ల కోసం ఏడాదికి రూ.34,000 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అదే విధంగా 67 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పేరుతో వారి బంగారు భవిష్యత్ కోసం తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు గొట్టిపాటి వివరించారు. అర్హులైన మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామన్నారు. యువనేత లోకేష్ పాదయాత్ర సందర్భంగా యువతకు ఇచ్చిన మాట కోసం మెగా డీఎస్సీ నిర్వహించి 16,300 టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని కూడా ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు... రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.14,000 కలిపి అందిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరుగుతున్నా, సంక్షేమ పథకాలు అమలవుతున్నా వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని... ప్రజలు కూడా వీటిని గమనించాలని మంత్రి గొట్టిపాటి కోరారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మార్కాపురం మున్సిపాలిటీకి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ తరుపున కేటాయించిన రెండు చెత్త తరలించే ట్రాక్టర్లను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై జగన్ నిర్లక్ష్యం

- సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రాధాన్యం
- తాగు, సాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళిక
- వారం రోజుల్లో ముఖ్యమంత్రి సమీక్ష
- ప్రాజెక్ట్‌ల సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలి
- ఇరిగేషన్ అధికారులకు మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశం



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ప్రజలకు సాగు, తాగు నీరందించే లక్ష్యంతో పెండింగ్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంత్రి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే వారం ముఖ్యమంత్రి స్వయంగా ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై, వాటికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతపై ప్రత్యేక సమీక్ష నిర్వహించబోతున్నట్లు మంత్రి తెలిపారు. 2014- 19 కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఉత్తరాంధ్రకు అనేక ప్రాజెక్టులను మంజూరు చేయడమే కాకుండా చాలావరకు పూర్తి చేసిందని మంత్రి రామానాయుడు చెప్పారు. దురదృష్టవశాత్తు 2019లో వచ్చిన వైకాపా ప్రభుత్వం, తెదేపా ప్రభుత్వం చేపట్టిన పనులన్నింటినీ గాలికి వదిలేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలో పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఇవన్నీ పూర్తయితే ఉత్తరాంధ్ర ప్రజలకు తాగు, సాగునీరు సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందన్నారు.

90శాతం పనులు పూర్తైన వంశధార స్టేజ్-2, ఫేజ్-2, తోటపల్లి బ్యారేజ్ పనులను గత ప్రభుత్వం గాలికొదిలేయడం దుర్మార్గమన్నారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఉత్తరాంధ్రకు చేసిన ద్రోహం అంతా ఇంతా కాదన్నారు. వంశధార- నాగావళి, నాగావళి- చంపావతి అనుసంధానం బ్యాలెన్స్ పనులపై మంత్రి సమీక్షించారు.

ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హీరమండలం లిఫ్ట్, మద్దువలస స్టేజ్-2, జంజావతి రిజర్వాయర్ పనులు వేగవంతం చేయాలన్నారు. జైకా నిధులతో నత్తనడకన సాగుతూ నిలిచిపోయిన ఆంధ్ర రిజర్వాయర్, రైవాడ, పెద్దంకలం, పెద్దగడ్డ, వట్టిగెడ్డ, పూర్తిచేయడానికి ఉన్న అవాంతరాలపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి సమీక్ష నాటికి ఏ ఏ పనులకు ఎంతెంత ప్రాధాన్యం ఇవ్వాలి, ఎంత కాలంలో పూర్తి చేస్తారు, తదితర వివరాలతో సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను, ఇంజనీర్లను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్ట్‌ల సీఈలు, ఎస్ఈలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బడుగులను బలితీసుకోవడమే సామాజిక న్యాయమా జగన్ రెడ్డీ?

- కారు కింద పడింది దళితుడు కాబట్టే అంత లెక్కలేనితనమా
- నేరం చేసి కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై నెపం వెయ్యడం సిగ్గుచేటు
- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ధ్వజం

అమరావతి (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో దళితులను అణగదొక్కడమే పనిగా పెట్టుకున్నారని అనంపురం జిల్లా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి పదవి కోసం కోడికత్తి డ్రామా వేసి దళితుడు జనుపల్లి శ్రీనివాస్‌ను కొడికత్తి శ్రీనుగా మార్చి 5 ఏళ్లు జైల్లో మగ్గబెట్టారని దుయ్యబట్టారు. గత ఎన్నికల ముందు విజయవాడలో గులకరాయి డ్రామా ఆడి, ఇప్పుడు అంబులెన్స్ డ్రామాకు తెరలేపారని ఒక ప్రకటనలో శ్రావణిశ్రీ ఆరోపించారు. జగన్ కారు కింద పడి చనిపోయిన వ్యక్తి దళితుడు కాబట్టే ఈ కేసును పక్కదారి పట్టించేందుకు ఎన్నో కుట్రలు చేస్తున్నారు. నేరాలు చేయడం, వాటిని పక్కదారి పట్టించేందుకు ఇతరులపై నిందలు వేయడం జగన్మోహన్ రెడ్డికి కొత్తేమీ కాదు. జగన్‌కి నిజంగా మానవత్వం ఉంటే వాహనం కింద కార్యకర్త పడ్డాడని తెలిసిన వెంటనే కారు ఆపి కార్యకర్తను పరామర్శించి వెంటనే హస్పిటల్‌కి పంపించేవారు. కానీ, కారు కింద పడిన దళిత వృద్ధుడు సింగయ్యను వైసీపీ కార్యకర్తలు పక్కకు లాగి ముళ్ల కంపల్లో పడేశారు. తన కార్యకర్త కారు కింద పడిన విషయం తెలిసినా కనీసం పట్టించుకోకుండా జగన్ కాన్వాయ్‌ని ముందుకు కొనసాగించారు. గతంలో బాబాయిని హత్య చేయించి ఆ హత్యను అనేక రకాలుగా తిప్పి చివరకు ఆయన సొంత కూతురు మీద నెపం వేశారు. సాక్ష్యాలను తారుమారు చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య.



సింగయ్య భార్య చదువుకోలేదు. అమాయకురాలైన ఆమెను ఇంటికి పిలిపించి బెదిరించి లోకేష్ మనుషులు బెదిరించారనే స్క్రిప్టు ఆమెతో చదివించారు. దళితులపై అంత ప్రేమ ఉంటే సింగయ్య ఇంటికి జగన్మోహన్ రెడ్డి వెళ్లాలి. సీఎం చంద్రబాబు దళిత వ్యక్తిని కారులో కూర్చోబెట్టుకుని ఆప్యాయంగా పలకరిస్తే జగన్ మాత్రం దళిత వృద్ధుడు సింగయ్యను కారు కింద తొక్కించారు. గతంలో దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అత్యంత కిరాతకంగా చంపిన ఎమ్మెల్సీ అనంతబాబును ఒక సభలో జగన్మోహన్ రెడ్డి తన పక్కనే కూర్చోబెట్టుకున్నారు. ఇదేనా దళితులకు జగన్మోహన్ రెడ్డి చేసే న్యాయం? గతంలో జగన్మోహన్ రెడ్డి ఇంటికి కూతవేటు దూరంలో దళిత మహిళ హత్యకు గురైతే కనీసం పరామర్శకు కూడా వెళ్లలేదు. సొంత నియోజకవర్గంలో నాగమ్మ అనే దళిత మహిళ హత్యపై ఏం పట్టనట్లు వ్యవహరించారు. పైగా హత్య చేసిన నిందితులను వెనకేసుకొచ్చారు. ఇలా గత ఐదేళ్లలో ఎంతో మంది దళిత మహిళలను పొట్టన పెట్టుకున్న జగన్మోహన్ రెడ్డికి దళితుల గురించి మాట్లాడే అర్హత లేదని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# మెప్మా ఆర్పీలకు ప్రభుత్వం వరం

- మూడేళ్ల కాలపరిమితి జీవో నిలిపివేత
- ప్రభుత్వ నిర్ణయంతో ఆర్పీల్లో ఆనందోత్సాహాలు
- పురపాలక శాఖ మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపిన వైనం
- ఆర్పీల ఆదాయం రెట్టింపే సీఎం చంద్రబాబు సంకల్పం: మంత్రి నారాయణ
- గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసింది: పల్లా



అమరావతి (చైతన్యరథం): పేదలు, నిరుపేదల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సీఆర్డీఏ ఆఫీసు వద్ద మంత్రి నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావును గురువారం రాత్రి రాష్ట్రవ్యాప్త మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) కలిసి మూడేళ్ల కాలపరిమితి జీవోను నిలుపుదల చేయటంపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోని మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ) ఆదాయం ఎంతో మెరుగ్గా ఉందన్నారు. ఆర్పీల ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వారు వ్యాపారవేత్తలుగా ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందుకే ప్రభుత్వం గతంలో ఇసుక రీచ్‌లను కూడా వారికి అందించిందన్నారు. అయితే సాంకేతిక ఇబ్బందులు వల్ల కొద్ది రోజులే అమలు చేయగలిగామన్నారు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా వీరిని ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆర్పీలు ఎవరైనా మూడేళ్ల వరకే పనిచేయాలనే గత ప్రభుత్వం విధించిన అత్యంత ప్రమాదకరమైన ఉత్తర్వులను కూటమి ప్రభుత్వం అబియెన్స్ (నిలుపుదల)లో పెట్టిందన్నారు. ఈ మేరకు మూడేళ్ల కాలపరిమితి ఉత్తర్వులను అబియెన్స్‌లో పెడుతూ పట్టణాభివృద్ధి శాఖ మెమో జారీ చేసిందన్నారు. ఇప్పటి వరకూ పని భద్రత లేదన్న భయంతో గడిపిన ఆర్పీలు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పిస్తే పట్టణాల్లో ఉన్న పొదుపు సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధిలో మెరుగైన పనితీరు, ఫలితాలు చూపిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్పీలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఆర్పీల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఆర్పీలు మూడు సంవత్సరాలు మాత్రమే పని చేయాలన్న నిబంధన పెట్టి ఇబ్బందులు పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఆ ఉత్తర్వులను అబియన్స్‌లో పెట్టి చేసి వారి జీవితాలకు భరోసా కల్పించిందన్నారు. కార్యక్రమంలో మెప్మా ఎమ్‌డి తేజ్ భరత్, పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సంపత్, ఆర్పీ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

# 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా ప్రభుత్వ లక్ష్యం

- ప్రతీ నియోజకవర్గానికి 10 వేల సూర్యఘర్ యూనిట్లు
- ఏడాదిలో 70 వేల వ్యవసాయ కనెక్షన్లు
- ఒక్కో దానికి రూ.2.60 లక్షల వ్యయం
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



మార్కాపురం (చైతన్యరథం): 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా మార్కాపురం పరిధిలోని ఏలూరు గ్రామంలో 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌కు గురువారం నాడు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లో ఓల్టేజ్ సమస్యలను నివారించేందుకు జిల్లా వ్యాప్తంగా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రజలతో పాటు రైతులకు, పారిశ్రామిక, వ్యాపార అవసరాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని తెలిపారు. ఇందుకుగాను ప్రకాశం జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత 6 కొత్త సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాట్లు మంత్రి వివరించారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను ప్రజలతో పాటు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. రూ.3.90 కోట్లతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్‌తో చుట్టుపక్కల ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలిపారు. పీఎం కుసుమ్ పథకంలో భాగంగా... రైతులకు పగటి పూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తామన్నారు. గతంలోలాగా.. రైతులు అర్ధరాత్రి సమయాల్లోనూ, తెల్లవారుజామున పొలాలకు వెళ్లి విద్యుత్ వినియోగించుకునే అవసరం ఇకపై ఉండదని మంత్రి గొట్టిపాటి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు సుమారు 70 వేల వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చామని తెలిపిన ఆయన, మరో 25 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేస్తామన్నారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కోసం మూడు స్తంభాలు, ఒక ట్రాన్స్‌ఫార్మర్, కండక్టర్ తో కలిపి... రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.2.60 లక్షల ఖర్చు చేస్తుందని చెప్పారు.

***ప్రతీ ఇంటా సూర్యఘర్ కావాలి....***

పునరుత్పాదక విద్యుత్ వినియోగంలో అందరినీ భాగస్వాములను చేసేందుకు కేంద్రం ప్రవేశ పెట్టిన పథకాలను రాష్ట్ర ప్రజలందరూ వినియోగించుకోవాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. ప్రతి నియోజకవర్గంలోనూ 10,000 సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 1 కేడబ్ల్యు, 2 కేడబ్ల్యు, 3 కేడబ్ల్యు కెపాసిటీ కలిగిన సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కో కిలోవాట్ కు రూ.30 వేలు సబ్సిడీ పొందవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు.. సూర్యఘర్ ద్వారా పూర్తి ఉచితంగా సొలరైజేషన్ చేసుకోవచ్చని తెలిపారు. బీసీలకు అయితే కేంద్రం ఇచ్చే సబ్సిడీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.20,000 సబ్సిడీ అందిస్తుందని మంత్రి వివరించారు. సోలార్ వినియోగం పెరిగితే విద్యుత్ ఛార్జీలు కూడా తగ్గి ప్రజలపై భారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డితో పాట పలువురు కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లు అప్పగించకుండానే బ్యాంకుల నుండి నోటీసులు

- న్యాయం చేయాలని మహిళల అభ్యర్థన
- భూమి, ఇతర సమస్యలపై టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చిన అర్జీదారులు
- అర్జీలు స్వీకరించిన ప్రభుత్వ సలహాదారు షరీఫ్, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి





అమరావతి (చైతన్యరథం): టిడ్కో ఇళ్లను తమకు అప్పగించకుండానే, బ్యాంకుల నుండి నోటీసులు వస్తున్నాయని విజయవాడకు చెందిన పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి వచ్చిన మహిళలు గత టీడీపీ ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లకోసం దరఖాస్తు చేసుకోగా జక్కంపూడిలో ఇళ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అయితే తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం తమకు ఇళ్లను ఇవ్వకుండానే, ఆ ఇళ్లపై సప్తగిరి బ్యాంక్‌లో రుణం తీసుకుందన్నారు. దీంతో బ్యాంకు నుండి తమకు నోటీసులు వస్తున్నాయని, ఆ నోటీసులు ఎందుకు వస్తున్నాయో తమకు తెలియడంలేదని, దయచేసి తమ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించారు. ఇదే విధంగా పలు సమస్యలపై తరలివచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించిన షరీఫ్, శ్రీనివాసరెడ్డి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన పీట్ల చిన్నయ్య విజ్ఞప్తి చేస్తూ.. తన భూమిని వైసీపీ వారు కబ్జా చేయాలని చూస్తున్నారని, వారికి అధికారులు కూడా సహరిస్తూ తమను ఇబ్బంది పెడుతున్నారని, దయ చేసి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

తిరుపతి పూలవీధికి చెందిన పలువురు మహిళలు అర్జీ ఇస్తూ.. తిరుపతిలో స్థానికంగా నివాసం ఉంటూ తిరుమలలో వివిధ వ్యాపార సముదాయాలకు, హొటళ్లకు తాము పూలను సరఫరాచేస్తూ జీవనం సాగించేవాళ్లమని తెలిపారు. అయితే గత కొంత కాలంగా అలిపిరి టోల్‌గేట్ వద్ద విజిలెన్స్ అధికారులు తమ పూలను పైకి తీసుకెళ్లేందుకు అనుమతి నిరాకరిస్తున్నారని, దాంతో తమ జీవనోపాధికి ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఏలూరు జిల్లా నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన పొట్లూరి పద్మజారాణి విజ్ఞప్తి చేస్తూ.. కబ్జాదారులు తన భూమిని కబ్జా చేసి తనను చంపుతామని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. తనను బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పాకవారి పల్లి గ్రామానికి చెందిన టి. విజయమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తన ఇంటి స్థలాన్ని కొందరు ఆక్రమించుకుని ఇల్లు నిర్మించుకోవడమే కాకుండా, అక్రమ రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నారని తెలిపారు. దయచేసి ఆ అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

గుంటూరుకు చెందిన దర్శి జాన్సి విజ్ఞప్తి చేస్తూ.. కొండమంజులూరు గ్రామంలో తన తల్లి పేరుమీద ఉన్న భూమిని ఒక వ్యక్తి ఆక్రమించి తమపై గొడవలకు వస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకొని తమ భూ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

# పారిశ్రామికాభివృద్ధిలో ఏపీని అగ్రపథాన నిలుపుదాం

- ఇండస్ట్రియల్, ఎంఎస్ఎంఈ, టూరిజం పాలసీలు ప్రకటించాం
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- నాడు ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి.. నేడు ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త లక్ష్యం
- ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుని ముందుకు వెళ్దాం
- ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కర్టన్ రైజర్ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ఉన్న అవకాశాలను, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కర్టన్ రైజర్ కార్యక్రమంలో గురువారం మంత్రి పాల్గొన్నారు. యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించేలా ఏపీ ఛాంబర్స్ చేస్తున్న కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ పనితీరు కనబర్చిన పారిశ్రామిక వేత్తలకు అవార్డులు ఇవ్వడం ద్వారా కొత్త వారిలో ఉత్సాహం పెరుగుతుందన్నారు. ఇప్పటికే పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న వారిలో పోటీ తత్వం పెరిగి పారిశ్రామిక రంగం అభివృద్ధికి దోహదపడుతుంది.. పరిశ్రమల ఏర్పాటుకు, పారిశ్రామిక వేత్తల్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఇప్పటికే ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఈ పాలసీ, టూరిజం పాలసీ ప్రకటించాం. అదే సమయంలో టూరిజంకు ఇండస్ట్రియల్ స్టేటస్ ఇవ్వడం ద్వారా పెట్టుబడి కోసం ముందుకు వచ్చేవారికి బ్యాంకర్ల నుండి కూడా సంపూర్ణ సహకారం లభిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇండస్ట్రియల్ పార్కుల్ని అభివృద్ధి చేస్తున్నాం. పారిశ్రామిక రంగంలోనే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని మంత్రి రవీంద్ర తెలిపారు.

### ప్రపంచ కేంద్రంగా అమరావతి

ఒకప్పుడు చంద్రబాబు నాయుడు ఐటీని ప్రమోట్ చేస్తే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఎద్దేవా చేశారు. కానీ, ఇప్పుడు ప్రపంచంలోని ప్రసిద్ధ ఐటీ కంపెనీల్లో తెలుగువారిదే హవా అన్నారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్‌ను సీఎం చంద్రబాబు ప్రమోట్ చేస్తున్నారు. అమరావతిని ప్రపంచానికి కేంద్రంగా మార్చాలని ప్రయత్నిస్తున్నారు. విజన్ 2047 ప్రకటించి అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలిపేలా ప్రణాళికలు రచించారు. గతంలో పీపీపీ విధానంతో రాష్ట్రంలో అనేక రకాల పెట్టుబడులు తీసుకొచ్చారు. అనితర సాధ్యమైన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పుడు పీ4 విధానాన్ని ప్రకటించి.. పేదరికం లేని రాష్ట్రాన్ని సాకారం చేయాలని చూస్తున్నారని మంత్రి రవీంద్ర అన్నారు.

### రాష్ట్రంలో అపార అవకాశాలు

ఏపీ ఛాంబర్స్ అమలు చేస్తున్న కార్యక్రమాలతో యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు అవకాశాలు మెరుగుపడుతున్నాయి. మన రాష్ట్రంలో అపారమైన అవకాశాలున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రపంచ స్థాయికి ఎదగవచ్చు. బందరు పోర్టు కోసం చేసిన పోరాటాలకు త్వరలోనే ప్రతిఫలం లభించబోతోంది. పోర్టును పూర్తి చేసి ఆ ప్రాంతంలో పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నాం. బందరు పోర్టు సమీపంలో క్రిటికల్ మినరల్స్ పార్కు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాం. అందుకోసం 7 వేల ఎకరాలను సమీకరిస్తున్నాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అన్ని రకాలుగా సహకారం అందిస్తోంది. ప్రభుత్వ ప్రోత్సాహకాలను, తోడ్పాటును సద్వినియోగం చేసుకుని యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు అడుగులు వేయాలని, ఈ విషయంలో ఏపీ ఛాంబర్స్ సహకారం అత్యంత కీలకంగా నిలుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబు ప్రతి అడుగు, ప్రతి ఆలోచన ప్రజల కోసమే

- వైసీపీ పాలనలో దెబ్బతిన్న రాష్టాన్ని ఏడాదిలోనే గాడిన పెట్టాం
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలన్నీ అమలు చేస్తున్నాం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టీకరణ
- ప్రకాశం జిల్లా జరుగుమల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం
- పాల్గొన్న మంత్రి స్వామి, ఎంపీ మాగుంట, మ్యారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య



జరుగుమల్లి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి ఆలోచన రాష్ట్ర ప్రజల కోసమేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు ప్రకాశం జిల్లా జరుగుమల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మ్యారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచి ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం మంత్రి డోలా మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడు పదుల వయసులో కూడా 20 ఏళ్ల యువకుడిలా పని చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ దెబ్బతిని ఆర్థిక వ్యవస్థకి గండి పడిందని, దానిని సరిదిద్ది, ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పాలన సాగిస్తూ ఆర్థిక వ్యవస్థను తిరిగి పట్టాలెక్కిస్తున్నారన్నారు. ఓవైపు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ మరోవైపు కంపెనీలను, నూతన పెట్టుబడులను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రజా రాజధాని అమరావతి, జాతి తలరాతలు మార్చే పోలవరాన్ని పనులను పరుగులు పెట్టిస్తూ నవశకానికి దారులు వేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ఇచ్చిన దీపం పథకం, తల్లికి వందనం పథకాలను ఇప్పటికే అమలు చేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 80 శాతం అమలు చేశారని, వచ్చే ఆగస్టు మాసంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందించనున్నారని తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసం, వినాశనం తప్ప ప్రజలకు పనికి వచ్చే ఒక్క పనికూడా చేయలేదన్నారు. జగన్ అంటే విధ్వంసం, చంద్రబాబు అంటే అభివృద్ధి, సంక్షేమం అని మంత్రి డోలా స్పష్టం చేశారు.

# బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగిస్తాం

- రుషికొండ బీచ్ సుందరీకరణకు మరిన్ని చర్యలు
- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

విశాఖపట్నం (చైతన్యరథం): రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌లో పరిశుభ్రత, భద్రత, పర్యావరణ నిర్వహణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఘనవ్యర్థ పదార్థాల నిర్వహణ, గ్రే వాటర్ నిర్వహణ, మౌలిక సదుపాయాలు, తదితర అంశాలను జిల్లా యంత్రాంగం, శాఖల సమన్వయం, రాజకీయ నాయకత్వంతో ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తామని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ జిల్లా కలెక్టర్ హరీంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలిసి విశాఖపట్నంలోని రుషికొండ బీచ్‌లో మంత్రి కందుల దుర్గేష్ పర్యటించారు. రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌లో సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు. బీచ్‌లో దుకాణాలు నడుపుతున్న వాళ్లు, లైఫ్ గార్డులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు తగిన పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. బీచ్‌లో బ్లూ ఫ్లాగ్ ప్రమాణాల స్థాయిని కొనసాగించడమే కాకుండా బీచ్ సుందరీకరణకు మరిన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించా రు. అదే విధంగా బీచ్‌లో పర్యాటక సందడి పెరగడానికి అవసరమైన చర్యలపై చర్చించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. అనంతరం బీచ్ రోడ్డులో తిరగనున్న డబుల్ డెక్కర్ ఈవీ బస్సులను పరిశీలించారు. పర్యాటక ఆకర్షణగా నిలవబోతున్న ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు త్వరలోనే విశాఖ నగరంలో సేవలందించనున్నాయని తెలిపారు. పర్యాటకులకు, నగరవాసులకు అనుభూతి భరితమైన, పర్యావరణహితమైన ప్రయాణాన్ని అందిస్తాయన్నారు. డబులు డెక్కర్ బస్సులు విశాఖ పర్యాటక రంగాన్ని కొత్త దిశలో తీసుకెళ్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

బ్లూఫ్లాగ్ సర్టిఫికేట్ ఉన్న బీచ్‌లను విదేశీ పర్యాటకులు సైతం ఎక్కువగా సందర్శించే వీలుందన్నారు. ఈ క్రమంలో డెన్మార్క్ కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ రుషికొండ బీచ్‌కు అందించిన బ్లూఫాగ్ సర్టిఫికేషన్‌ను నిర్ణీత ప్రమాణాలు పాటించి కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పర్యావరణ హిత, ప్రమాదరహిత బీచ్‌గా పేరున్న రుషికొండ బీచ్‌లో పరిశుభ్రత, సౌకర్యాలను అద్భుతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బీచ్ పరిశుభ్రతపై పర్యాటకులకు అవగాహన కల్పించాలన్నారు. మురుగునీరు ద్వారా వచ్చే చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన అవసరముందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇటీవల బ్లూఫాగ్ బీచ్ సర్టిఫికేషన్‌కు కొన్ని అవాంతరాలు వచ్చాయని గుర్తుచేశారు. దాన్ని అధిగమించి మళ్లీ బ్లూఫాగ్ సర్టిఫికేషన్ వచ్చేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రూ.24 లక్షలతో సుందరంగా తీర్చిదిద్దేందుకు పర్యాటక శాఖ తరపున ఖర్చు చేయడానికి నిర్ణయించామన్నారు. ఈ నేపథ్యంలో బీచ్‌కు వచ్చే సందర్శకులకు కల్పించాల్సిన సౌకర్యాలపై దృష్టి సారించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో మరిన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికేషన్ వచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. 974 కి.మీల సముద్రతీరాన్ని పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో సందర్శించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాటర్ స్పోర్ట్స్, వెల్ నెస్ సెంటర్లు, ఎకో, అడ్వెంచర్ టూరిజంలకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు.. క్రూయిజ్ టూరిజం ద్వారా పర్యాటకులను మరింత ఆకర్షించాలని భావిస్తున్నామన్నారు. విశాఖకు వచ్చే పర్యాటకులు కేవలం సముద్రప్రయాణం చేయడం మాత్రమే కాదు స్థానికంగా ఉన్న ప్రాంతాలను సందర్శించేలా టూరిజం సర్క్యూట్ లను ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.



# అట్టహాసంగా తొలి అడుగు... ఉత్సాహంగా పార్టీ కేడర్

ఊళ్లో అవసరాలు ఇంకేం కావాలి? మీరు అడగండి.. మేం ఇస్తాం.. కూటమి ప్రభుత్వం మీది స్వేచ్ఛగా ఉండండి. ప్రభుత్వానికి మద్దతివ్వండి. ఏదైనా కావాలంటే భయం లేకుండా అడగండి. కొద్దిగా ఆర్థికంగా స్థిమితపడిన తర్వాత అన్ని పనులు పూర్తి అవుతాయి. సుపరిపాలనలో ఏడాది పేరిట ఇంటింటికి వెళ్లినప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానికులను ఇలా పలకరించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు పేరిట రెండో రోజు గురువారం చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఏడాది పొడవునా ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ప్రజల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అవస రాలున్నాయని ఆరా తీశారు. అవి కూడా చేస్తామంటూ భరోసా ఇచ్చారు.


గోపాలపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు


డోన్ పట్టణంలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీ బైరెడ్డి


డోన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కోట్ల


శ్రీశైలం నియోజకవర్గంలో బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ప్రచారం


సత్తెనపల్లిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా


పాణ్యంలో గౌరు చరితరెడ్డికి స్వాగతం పలుకుతున్న శ్రేణులు


ఆళ్లగడ్డలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియా


హిందూపురంలో ప్రచారం చేపట్టిన తెలుగు మహిళలు


కాకినాడలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే వనమాడి


కదిరిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న కుందికుంట వెంకట ప్రసాద్


మంగళగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ప్రచారం


పులివెందులలో ప్రచారం చేపడుతున్న బీటెక్ రవి తదితరులు

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : పల్లె సింధూరరెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడిన యేడాదిలోనే ఇచ్చిన పలు హామీలు నెరవేర్చిందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా వారు గురువారం ఓబుళదేవరచెరువు మండలంలోని తుమ్మలకుంటపల్లి పంచాయతీలో పర్యటించారు. ఎన్నికల సమయంలో చెప్పిన మేరకు ప్రస్తుతం ప్రభుత్వం యేడాదిలో నెరవేర్చిన హామీలను, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, నాయకులు కమ్మల భాస్కర్, కుమార్‌రెడ్డి, రమణారెడ్డి, రోహిత రెడ్డి, ఈశ్వరయ్య, జయప్ప, టైలర్ రమణ, నాగరాజు, రాము, నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి : అచ్చెన్నాయుడు



టెక్కలి (చైతన్యరథం): ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో గురువారం ప్రజాదర్బార్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలను ప్రజలు వచ్చి వినతపత్రాలు అందజేశారు. పలుగ్రామాల్లో అసంపూర్తిగా నిలిపోయిన అంగన్‌వాడీ భవనాలు పూర్తి చేయాలని కోరారు. ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం వితంతు పింఛన్లు నిలిపివేసిందని వాటిని మంజూరు చేయాలని వినతపత్రం అందజేశారు. ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి వితంతు పింఛన్లు అందిస్తామని మంత్రి తెలిపారు.

**రెండో రోజు జోరుగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**

అనంతరం నియోజకవర్గం చాకిపల్లి గ్రామంలో పర్యటించారు. రెండో రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి... ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. రాబోయే నాలుగేళ్లలో చేపట్టబోయే వాటిని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు పి.విశ్వప్రసాద్, చౌదరిబాబ్జితో నాలుగు మండలాల తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పథకాల అమలులో ఎలాంటి పక్షపాతానికి తావు లేదు : గుమ్మిడి సంధ్యారాణి

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



సాలూరు (చైతన్యరథం): గిరిజ ప్రాంతాల్లో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని మక్కువ మండలంలోని దుగ్గరు, మార్కొండపుట్టి గిరిజన గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లిన ఆమె ప్రజా సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం గతేడాది నుంచి అందిస్తున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నామని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో 'సూపర్ 6' పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేసినట్లు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా టీడీపీ నాయకులు



# ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం

●అరాచకం నుండి అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన

●పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు భరోసా ఇచ్చేలా చంద్రబాబు పాలసీలు

●ప్రవాసాంధ్రులకు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, మన్నవ సుబ్బారావు పిలుపు



ఫ్లోరిడా (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. తద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషించాలని ప్రవాసాంధ్రుల్ని కోరారు. జగన్ అరాచకం నుండి అభివృద్ధి వైపు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా పరుగులు పెడుతోందని వెల్లడించారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని జాక్సన్ విల్లే నగరంలో కూటమి ప్రభుత్వం యేడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మరియు ఎన్టీఆర్ సినీ రంగ ప్రవేశం చేసి 75 వసంతాలు పూర్తి చేసుకొని వజ్రోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని వసంత మాట్లాడుతూ... రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి పారిశ్రామిక అభివృద్ధి జరిగితేనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. జగన్ అనే భూతాన్ని చూసి ఎవరూ భయపడాల్సిన పనిలేదు. ప్రవాసాంధ్రులు పీ4లో భాగస్వాములు కావాలి. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి.... అని పిలుపునిచ్చారు.

గుంటూరు మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ... గత ప్రభుత్వం కొత్త పరిశ్రమలు తేకపోగా ఉన్న పరిశ్రమలు రాష్ట్రం వదిలి పోయేటట్టు చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పారిశ్రామిక పాలసీలు రాష్ట్రానికి, అన్ని వర్గాలకు మేలు చేసేవని పేర్కొన్నారు. "అంతర్జాతీయ యోగా దినోత్సవంలో అనేక ప్రపంచ రికార్డులను ఆంధ్రప్రదేశ్ సొంతం చేసుకుంది. చంద్రబాబు అకుంఠిత దీక్షతోనే ఇది సాధ్యపడింది. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలను ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలందరూ జరుపుకుంటున్నారు. జగన్ కబంధ హస్తాల నుంచి రాష్ట్రానికి విముక్తి లభించింది. గత ప్రభుత్వ హయాంలో కూల్చివేతలే తప్ప కట్టడాలు లేవు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని శిథిలం నుండి శిఖరం వైపుకు తీసుకెళ్తోంది" అని అన్నారు.

జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం మొదలయ్యింది. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర అభివృద్ధిపై తయారు చేసిన సీడీలను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, పిల్లలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సుమంత్ ఈదర, ఆనంద్ తోటకూర, అనిల్ యార్లగడ్డ, ఆనంద్ వక్కలగడ్డ, హరీశ్ కుమార్ వీరవల్లి, రాజేశ్ మాదినేని, గోపాల్ కుంట్ల, నాగేశ్వరరావు సూరి తదితరులు పాల్గొన్నారు.

# తాడిపూడి ఎత్తిపోతల ద్వారా సాగు, త్రాగునీరు విడుదల

●గోదావరికి పూజలు నిర్వహించి సారె సమర్పించిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల



తూర్పుగోదవారి (చైతన్యరథం): సముద్రంలోకి వృథాగా పోయే నీటిని ఒడిసి పట్టుకుని రాష్ట్రాన్ని సుభిక్షంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. గురువారం తాడిపూడి గ్రామంలో గోదావరికి పూజలు నిర్వహించి సారె సమర్పించి పంపు నంబర్-1ను మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా తూర్పు గోదావరి, ఏలూరు జిల్లాలలోని 14 మండలాల్లోని 130 గ్రామాల్లో స్వయం ప్రవాహం ద్వారా మొదటి దశలో లక్షా 38 వేల ఎకరాల, రెండవ దశలో 68,600 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందనుందని రామానాయుడు పేర్కొన్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకంలోని 8 పంపుల ద్వారా గోదావరిలోని నీటిని ఎత్తి తాడిపూడి కాలువలో పోస్తారు. తద్వారా ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 1,57,000 ఎకరాల ఆయకట్టుకు ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. అదే సమయంలో 5,40,000 జనాభాకు త్రాగునీరు సరఫరా చేయుటకు ప్రతిపాదించినట్లు తెలియచేశారు. ప్యాకేజీ 4 కింద సబ్ లిఫ్ట్ 1 నుంచి 4 పంపులలో 1 నుంచి 3 పంపుల ద్వారా సాగునీటి సరఫరా జరుగుతున్నట్లు తెలిపారు. సబ్ లిఫ్ట్ 5 ద్వారా దేవరపల్లి మండలం పరిధిలో నిర్మించి, పాక్షికంగా పనులు పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నట్లు మంత్రి రామా నాయుడు తెలియ చేశారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం సామర్థ్యంలో 2,06,600 ఎకరాలకు గాను తూర్పుగోదావరి జిల్లాలో 1,01,785 లకి గాను 97,433 ఎకరాలకు సాగునీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం అందుబాటులోనికి తీసుకుని వొచ్చిన తర్వాత 2006 నుంచి 2024 వరకు 51.402 టిఎమ్‌సి నీటి వినియోగం చెయ్యడం జరిగిందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తి, సూపరిండెంట్ ఇంజనీర్ సుగుణాకర్ రావు, ఏపీ సాగునీటి సంఘాల ప్రాజెక్టుల అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, జల వనరుల శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనతో రాష్ట్ర ప్రజలు సురక్షితం... నేతల వెల్లడి... కరపత్రాలు పంపిణీ



కాకినాడలో ఇంటింటి ప్రచారం చేపట్టిన జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్



నిడదవోలులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బూరుగుపల్లి శేషారావు తదితరులు

# టూ వీలర్ మెకానిక్ కార్మికులకు అండగా ఉంటాం

●టీడీపీ కార్మిక పక్షపాతి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్మిక పక్షపాతి అని, ప్రభుత్వం వారికి ఎప్పుడూ అండగా ఉంటుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) భరోసా ఇచ్చారు. శ్రీ విజయ గౌతమి మోటారు సైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విక్రమ హాల్లో జరిగిన ప్రపంచ మెకానిక్‌ల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరంలోని టూ వీలర్ మెకానిక్ కార్మికులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు తమ సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైక్ మెకానిక్‌ల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నగరంలో ఉన్న 400 మంది టూ వీలర్ మెకానిక్ కార్మికులకు తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా వ్యక్తిగత బీమా సదుపాయం కల్పిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వారందరికి హామీ ఇచ్చారు. టూ వీలర్ లను మరమ్మతులు చేసే సమయంలో ట్రైల్ రన్ కు వెళ్ళినప్పుడు ట్రాఫిక్ పోలీసులు తమను ఆపి లైసెన్స్, ఇతర రికార్డులు చూపించాలని ఇబ్బంది పెడుతున్నారని మెకానిక్ కార్మికులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దృష్టికి తీసుకు రాగా దీనిపై ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడి ఆ ఇబ్బంది తొలగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే వారి వృత్తి నైపుణ్యం మరింత పెంచుకునేందుకు టూవీలర్ ఆటోమొబైల్ యూనియన్‌తో మాట్లాడి వారందరికీ సాంకేతిక శిక్షణ ఇప్పిస్తామని కూడా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరంలో తొలి అడుగు కార్యక్రమంలో యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): సుపరిపాలనలో తొలిఅడుగు – ఇంటింటికి టీడీపీ" కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు గన్నవరం నియోజకవర్గం, విజయవాడ మండలంలోని గూడవల్లి గ్రామంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు, యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించిన ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం, నియోజకవర్గంలో గత ఏడాదిగా చేస్తున్న అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాల గురించి స్థానిక ప్రజలకు వెంకట్రావు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ఎమ్మెల్యే వెంకట్రావు అందించారు. ప్రజలు వివరించిన స్థానిక సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని అధికారులకు వెంకట్రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్, కేఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పలువురికి ఆర్థికసాయం అందజేసిన మంత్రి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): నియోజవర్గంలోని కె.గంగవరం మండలంలోని కుందూరు గ్రామానికి చెందిన ముగ్గురికి, అముజూరు గ్రామానికి చెందిన ఒకరికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సహాయం చేసి ఆపన్న హస్తం అందించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి వెళ్లిన మంత్రి సుభాష్‌కు ఆ గ్రామాల్లో పలువురు అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని కూటమి పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే మంత్రి సుభాష్ స్పందిస్తూ శనివారపు మని రాజుకు రూ.10 వేలు, కాకినాడ చిట్టియ్యకు రూ.5 వేలు, చాపల చిన్న వీర్రాజుకి రూ.5 వేలు, అముజూరుకు చెందిన ఖండవల్లి శ్రీధర్మ తేజకు రూ.10 వేలు మొత్తం రూ.30 వేలు వారి వైద్య ఖర్చుల నిమిత్తం చెక్కు రూపంలో అందించారు. కష్టం అని తెలిసిన వెంటనే ఆర్థిక సహాయం అందించిన మంత్రి సుభాష్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి పార్టీ నాయకులు ఉన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జివి



వినుకొండ(చైతన్యరథం): పట్టణంలోని 17వ వార్డు, కొండమెట్లబజార్ వరసిద్ధి వినాయక టెంపుల్ ప్రాంగణం నుంచి 'సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి ప్రచారం' కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా జివి స్థానిక ప్రజలతో మమేకమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుపరిపాలన లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెనాలిలో ఇంటింటికి ఆలపాటి రాజా



తెనాలి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం 'సుపరిపాలన – తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా 2వ రోజు తెనాలి నియోజకవర్గంలో 24,25 వార్డులలో శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఏడాది కూటమి పాలనలో చేపట్టిన సంక్షేమాభివృద్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేసిన ఆయన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే నాలుగేళ్లలో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. తెనాలి నియోజకవర్గంలో తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆలపాటి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండారెడ్డి నేతృత్వంలో బాధ్యతలు స్వీకరించిన గిరిజన సలహామండలి సభ్యులు



తాడేపల్లి (చైతన్యరథం): విజయవాడలోని గురుకుల పాఠశాలల సెక్రటరీ కం ఇంఛార్జ్ కమిషనర్ శ్రీమతి గౌతమి ఐఏఎస్ సమక్షంలో, మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు కొండారెడ్డి నరహరి ప్రసాద్ నేతృత్వంలో నూతనంగా ఎన్నికైన గిరిజన సలహామండలి సభ్యులు సభావత్ సోమల నాయక్, పొన్నర్సు వెంకటపతి, రావుల కొండలు, సవర మాలయ్య, నిమ్మక కోర తదితరులు బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలోని గురుకుల పాఠశాలల కమీషనరేట్‌లో మండలి సభ్యులు సెక్రటరీకి వినతిపత్రం సైతం అందజేశారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి ప్రసాద్ నేతృత్వంలో నూతనంగా ఎన్నికైన సభ్యులు మొట్టమొదటగా గిరిజన విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలల గిరిజన విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గిరిజన విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమయ్యారని అన్నారు. గురుకుల విద్యాలయాలలో విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర ఇతర మౌలిక సదుపాయాల మెరుగుపర్చాల్సిన అవసరం ఉందన్నారు. తమ సమస్యలపై సెక్రటరీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. "గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల గిరిజన విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమయ్యారు. గురుకుల పాఠశాలల్లో విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉంది," అని తెలిపారు. సెక్రటరీ గౌతమి సమస్యలను సానుకూలంగా స్వీకరించినట్లు తెలిపారు. "చరిత్రను పరిశీలిస్తే గిరిజన సంక్షేమాన్ని పట్టించుకున్న తొలినేత నందమూరి తారకరామారావు. ఆయన వారసత్వాన్ని చంద్రబాబునాయుడు కొనసాగించగా, నేడు నారా లోకేష్ గిరిజన విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. గిరిజన గురుకుల ఉద్యోగులకు జీతాల పెంపు జరిపినందున వారి కుటుంబాల్లో ఆనందం నెలకొంది," అని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అనుసరిస్తున్న విధానం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని కొండారెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థుల సంక్షేమానికి నూతన మండలి కృషి చేయబోతున్నదని సభ్యులు తెలిపారు. విద్య, ఆరోగ్యం, ఉద్యోగ భద్రత తదితర అంశాల్లో గిరిజనులకు సమగ్రమైన మద్దతు అందేలా తమ చర్యలు కొనసాగిస్తామని చెప్పారు.

# ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో దేశంలోనే ఏపీనే టాప్

**●టీడీపీ శ్రేణులు, పార్టీ... ప్రభుత్వం తమకు మేలుచేయడం లేదనే అపోహ వీడాలి : ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): నియోజకవర్గంలోని వాగుల్ని ఆధునీకరించి, వ్యవసాయానికి కీలకమైన లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థల్ని బాగుచేయాలని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రికి విన్నవించానని, ప్రభుత్వం సకాలంలో స్పందించి వాగుల్లోని కంపచెట్లు, పూడికతీతకు రూ.2.50కోట్లు కేటాయించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

**సుపరిపాలనలో తొలి అడుగు** : ఇంటింటికీ తెలుగుదేశంలో భాగంగా ప్రత్తిపాటి గురువారం చిలకలూరిపేట మండలం పసుమర్రులో పర్యటించారు. స్థానిక పశువైద్యశాలలో నట్టల నివారణ మందు.. పశుగ్రాస విత్తనాల పంపిణీ ప్రారంభించిన అనంతరం, స్వయంగా ఎక్సకవేటర్ నడిపి ఓగేరు వాగు ఆధునీకరణ పనుల్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని.. గత పాలకులుచేసిన విధ్వంసాన్ని మర్చిపోతే ఎలాగన్న ప్రత్తిపాటి... ప్రజలు నేడు ప్రశాంతంగా తమ పనితాము చేసుకుంటూ కుటుంబాలతో సంతోషంగా జీవిస్తూ, హాయిగా ఉండటానికి కారణం కూటమిప్రభుత్వం చంద్రబాబు నాయకత్వమేనన్నారు.

**ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో ఏపీనే టాప్..**

చెప్పింది చెప్పినట్టుగా తల్లికి వందనం అమలుచేసిన ఘనత కూటమిప్రభుత్వానిదేనని, గతపాలకుల్లా తల్లుల్ని, విద్యార్థుల్ని, ముఖ్యంగా ప్రజల్ని మోసగించలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సూపర్-6 హామీల అమల్లో ముఖ్యమైన తల్లికి వందనం అమలైందని, ఈ నెలలోనే అన్నదాతా సుఖీభవ.. వచ్చేనెలలో ఉచిత బస్సుప్రయాణం అమలు కానున్నాయన్నారు. నిరుద్యోగ భృతికూడా త్వరలోనే అమలుచేయాలని ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అన్నాక్యాంటీన్లు.. రోడ్లు.. డ్రైనేజీలు... సామాజిక భవనాలు.. ఇళ్ల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధిపనులు కూటమిప్రభుత్వం చేసిందన్నారు. ఆగస్ట్ 15 తర్వాత సంక్షేమం అమల్లో ఆంధ్రప్రదేశ్ టాప్ లో ఉంటుందని, దరిదాపుల్లో మరే రాష్ట్రం ఉండదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. మూడుపార్టీలు కలిసుండబట్టే రాష్ట్రానికి, తమకు మేలు జరుగుతుందని ప్రజలు గ్రహించాలన్నారు. 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే, చివరన ఉన్నవారికి కూడా కచ్చితంగా న్యాయం జరుగుతుందని, పార్టీ అధికారంలో ఉండటం... ప్రజలకు సేవచేయడమే గొప్పబలమనే నిజాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించాలని ప్రత్తిపాటి సూచించారు.

## ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలి : వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా పామర్రు నియోజకవర్గ పామర్రు టౌన్ చాట్లవానిపురంలో గురువారం సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల మాట్లాడుతూ... మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్,యూనిట్ మరియు బూత్ ఇన్‌ఛార్జ్‌లు ప్రతి బూత్‌లో డోర్ టు డోర్ సందర్శించాలని సూచించారు. సంవత్సరకాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వాళ్ళ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరారు.

## రెట్టింపు సంక్షేమం అందిస్తున్న కూటమి ప్రభుత్వం : బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): సుపరిపాలన ద్వారా ఇంటింటికీ రెట్టింపు సంక్షేమం కూటమి ప్రభుత్వం అందిస్తుందని బొండా ఉమా వ్యాఖ్యానించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని స్థానికంగా ఉన్న డ్రైనేజీ, రోడ్లు, టిడ్కో ఇల్లు జారీ, వినికిడి సమస్య ఉన్నవారికి వినికిడి యంత్రాలు పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని, కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు కరపత్రాలను ప్రజలకు అందజేసి, మై టీడీపీ యాప్ ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కారం అయ్యేలా అధికారులను ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాను శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఇప్పటి వరకు రూ.240 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని, అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు తమ పాలన పట్ల సంతృప్తిగా ఉన్నారని, ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగా అన్ని పథకాలు అమలు చేస్తూ, మహిళలకు ఉచిత బస్సు పథకం, స్త్రీనిధిని ఆగష్టు నుంచి అమలు చేయనున్నామని తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలో మొత్తం 267 పోలింగ్ బూత్‌ల పరిధిలో 2.60 లక్షల ఓటర్లను కలిసి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తామని, ప్రజల మద్దేు ఉంటూ, వారి మద్దతుతో సుపరిపాలనను కొనసాగిస్తామని తెలియజేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని 14,13 వార్డులలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు "సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## జగన్ ఫేక్ ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు : యరపతినేని



గురజాల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా గురువారం పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, గురజాల మండలం, మాదుగుల పంచాయతీ అంజనాపురం గ్రామంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టం జరిగిందన్నారు. నాటి వైసీపీ పాలనకు ఏడాది కూటమి పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహించారని, వైసీపీ నాయకులు పిచ్చి ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాబోయే నాలుగేళ్లలో టీడీపీ ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖర్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్లు, గురజాల మండలం మరియు టౌన్‌లోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, యువత పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం : పులివర్తి నాని

చంద్రగిరి (చైతన్యరథం): సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం ఉమ్మడి మంగళం పంచాయతీలో ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. పంచాయతీలో ఇంటింటికి వెళ్లి సుపరిపాలన తొలి అడుగు మరియు తిరుపతి రూరల్ మండలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటిని నెరవేస్తున్నామని పులివర్తి నాని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. గతంలో పని చేసిన వైసీపీ ప్రభుత్వానికి ఇప్పుడున్న కూటమి ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గతంలో రాత్రిపూట బయటకు పోవాలంటే భయపడే వాళ్ళమని, ఇప్పుడు గుండెల మీద చేయి వేసుకొని దర్జాగా వెళ్తున్నామని అన్నారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పంచాయతీలోని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ పంచాయతీలోని, త్రాగునీరు, డ్రైనేజ్, ఇంటి పట్టాలు, పింఛను ఇతర సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. గతంలో అమ్మఒడి ఒకరికి మాత్రమే ఇచ్చేవారని, ఇప్పుడు ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి తల్లికి వందనం ఇచ్చారని అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు పథకం త్వరలోనే ప్రారంభిస్తామని ప్రజలకు తెలియజేశారు.



## ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే సోమిరెడ్డి, మాజీ ఎంపీ పనబాక లక్ష్మి



సర్వేపల్లి (చైతన్యరథం): ముత్తుకూరు మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గురువారం నారికేళపల్లిలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యురాలు, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, తిరుపతి జిల్లా అధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి పాలన రాకతో రాష్ట్రం శాంతి నెలకొందని, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఏడాది పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రాబోయే నాలుగేళ్లలో చేపట్టబోయే కార్యక్రమాలు ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజల్ని దోచుకోవడమే లక్ష్యంగా సాగిందని నేతలు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమాభివృద్ధి దిశగా పయనిస్తున్న రాష్ట్రం : గూడూరి, నాదెండ్ల



యర్రగొండపాలెం (చైతన్యరథం): త్రిపురాంతకం మండలం నడిగడ్డ గ్రామంలో సుపరిపాలనకు తొలి ఏడాది సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయానిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## సర్వేపల్లి సమగ్రాభివృద్ధికి అందరి సహకారం అవసరం : సోమిరెడ్డి

సర్వేపల్లి (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం నెల్లూరు ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నియోజకవర్గ నోడల్ ఆఫీసర్, డ్వామా పీడీ గంగా భవాని ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరైయ్యారు. స్వర్ణాంధ్ర -2047 కార్యక్రమంపై అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా రంగాల్లో వృద్ధిరేటు సాధించేందుకు రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వడంపై చర్చించారు. ఐదు మండలాల పరిధిలో 1.50 లక్షల మొక్కలను నాటాలని, వాటి పరిరక్షణ బాధ్యతను ప్రజలతో పాటు అధికారులు, సచివాలయ ఉద్యోగులు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గ్రామంలో రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు పొందేలా అవగాహన కల్పించి తద్వారా గ్రామప్రజలందరినీ చైతన్యపరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



పారిశ్రామికాభివృద్ధి యువతకు ఉపాధి కల్పన, రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీ పథకాలు - సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సోమిరెడ్డి సూచించారు.

## పొగాకు రైతులకు బాసటగా ఎమ్మెల్యే ముత్తుముల

● రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



గిద్దలూరు (చైతన్యరథం): నియోజకవర్గంలోని పొగాకు రైతులకు బాసటగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి నిలిచారు. నియోజకవర్గంలోని రైతులు ఎమ్మెల్యేని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం కలిసి తాము పండించిన పొగాకు బేళ్ళకు కొనుగోలు లేక ఇబ్బందులు పడుతున్నామని తమ ఆవేదనను వ్యక్తం చేయగా... స్పందించిన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సంబంధిత వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గంలోని రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు తెల్లబర్లీ పొగాకు బేళ్ళను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పొగాకు రైతుల వివరాలను మంత్రికి పంపించి పొగాకు కొనుగోలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని అశోక్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యం మా లక్ష్యం

●మార్కాపురంలో సబ్‌స్టేషన్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి రవి



మార్కాపురం (చైతన్యరథం): రైతులకు, గృహ వినియోగదారులకు 24 గంటల పాటు నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యానించారు. గురువారం పొదిలి మండలంలోని ఏలూరు గ్రామంలో 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రాకుండా ఉండడానికి జిల్లాలో మూడు 130 కే.వి సబ్ స్టేషన్లు ప్రారంభించామని, ఇలా రాష్ట్రమంతా కొత్త సబ్ స్టేషన్లు శాంక్షన్ చేసామని, ఇకమీదట రైతులకు కూడా 10 గంటలు ఒకేసారి విద్యుత్ సరఫరా చేయడం తోపాటుగా, గృహాలకు కూడా 24 గంటలు అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందిస్తామని అన్నారు. సూర్య ఘర్‌పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లకు పైగా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేయాలని దీని ద్వారా ఒక యూనిట్‌కు 30 వేల రూపాయలు, రెండు యూనిట్లకు 60000 రూపాయలు అందిస్తామని అన్నారు.

అనంతరం ఏలూరు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి " సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి పై టీడీపీ యాప్‌లో కుటుంబసభ్యుల వివరాలు నమోదు చేయించారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తొలి ఏడాదిలోనే తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని, ప్రతి విద్యార్థి తల్లుల ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి 13వేలు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలుగా మొత్తంగా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నామని ఇంతపెద్దఎత్తున పెన్షన్లు అందిస్తున్న రాష్ట్రం దేశంలోనే ఏపీ మాత్రమేనన్నారు. స్తున్నారని అన్నారు.అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారని, యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు. అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. వెలిగొండ ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిందని, వాస్తవానికి ఇంకా రూ.4 వేల కోట్లతో పనులు చేపట్టాలని త్వరలోనే పనులు ప్రారంభించి రైతులకు నీరు ఇస్తామన్నారు. ఏడాదిలోనే రాష్ట్రానికి అనేక బహుళజాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేయడం జరిగిందని, టీడీపీ శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు.

# పరామర్శల పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్

**●సొంత నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టిన మంత్రి పయ్యావుల కేశవ్**



ఉరవకొండ (చైతన్యరథం): రెండవ రోజు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ మండలం మోపిడి గ్రామంలో పర్యటించారు. "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి గురించి వివరించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ, కుటుంబంలో వారు పొందిన లబ్ది వివరాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... గత ప్రభుత్వం 95 కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆపేసి ఉంటే మా ప్రభుత్వం రూ.13 వేల కోట్లుతో 70 పథకాలను పునర్ధించడం జరిగిందని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నంగా ఉన్నప్పటికి గాడిలో పెట్టడం జరిగిందని, రాష్ట్రంలో ప్రశాంతత వాతావరనాన్ని నెలకొల్పడంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రశాంతత, అభివృద్ధి భరోసానిస్తుంటే, జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో రాష్ట్రంలో అరాచకాన్ని, అశాంతతను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. సమాజంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ కూడా అప్రమత్తంగా ఉండి ఇలాంటి ఆలోచన ధోరణాలను ఖండించాలన్నారు. అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టడంతో పాటుగా మేము ఎన్నికల ముందు ఏవైతే హామీలు ఇచ్చామో వాటిని అమలు చేస్తున్నామని, ఇప్పటికే అన్న క్యాంటీన్లు, దీపం పథకం ప్రారంభించామని, మూడు వేలు ఉన్న పెన్షన్ ను నాలుగు వేలకు పెంచడం జరిగిందని, గత ప్రభుత్వ కాలంలో రూ.1000 పెంచితే, మా ప్రభుత్వం ఒకేసారి రూ.1000 పెంచిందని తెలిపారు. అమ్మఒడి పేరుతో 45 లక్షల మంది విద్యార్థులకు 5 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఈ ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది పిల్లలకు రూ.10వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమం చేస్తున్నామని దాంతోపాటు అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం : ఆర్. మాధవి

**● కడపలో ఇంటింటి ప్రచారం చేపట్టి కరపత్రాలు పంపిణీ**





కడప (చైతన్యరథం): వైసీపీ పాలనకు కూటమి ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకున్నారని, అస్తవ్యస్తమైన రాష్ట్రాన్ని చంద్రబాబు గాడిలో పెడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి వ్యాఖ్యానించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ విజయాలను గడప గడపకు వెళ్లి వివరిస్తున్నామని అన్నారు. గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కడప నగరంలోని 48వ డివిజన్ రామచంద్రపురం (కొట్టలు) ప్రాంతంలో పర్యటించారు. ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, రాబోయే రోజుల్లో చేయబోయే అభివృద్ధి లక్ష్యాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను నేరుగా విని పరిష్కారానికి కృషి చేస్తూనే, ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్న అవగాహన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జ్ శివరెడ్డి, 32 బూత్ ఇన్‌ఛార్జ్ సుబ్బరాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 4వేలు పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్న పెద్దకొడుకు చంద్రబాబు

**●తల్లికి వందనం మా ఇంట్లో పిల్లలందరికీ అందింది మేడం**

**●సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో ప్రజలు**

**●పార్టీలు చూసి పథకాలు ఇచ్చే ప్రభుత్వం కాదు ఇది... : పరిటాల సునీత**



రాప్తాడు (చైతన్యరథం): మేడం మా ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనం అందింది.. నాకు 1వ తేదిన ఇంటి వద్దకే 4వేల రూపాయలు పింఛన్ అందించి పెద్ద కొడుకులా ఆదుకుంటున్న గొప్ప వ్యక్తి చంద్రబాబు.. ఇదీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఎదురవుతున్న అనుభవాలు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 2వ రోజు ఆమె అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల బీ.సీ.కాలనీలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రతి ఇంటి వద్ద ఎంతో ఆప్యాయంగా పలుకరిస్తూ ఆహ్వానించారు. ఎమ్మెల్యే సునీత పథకాల పేర్లు చదువుతూ ఇందులో ఏవి వచ్చాయి.. ఏవి రాలేదు.. రాకపోతే దానికి కారణాలు ఏంటన్నది వివరిస్తూ ముందుకు సాగారు. దాదాపు అన్ని చోట్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాల మీద సంతృప్తి కనిపించింది. అయితే గత ప్రభుత్వంలో తొలిగించిన పింఛన్లు, రేషన్ కార్డుల గురించి పలువురు ప్రస్తావించారు. వీటిన్నింటినీ రాసుకుని కచ్చితంగా త్వరలోనే మీకు పింఛన్లు, రేషన్ కార్డులకు అనుబంధంగా వచ్చే పథకాలన్నీ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంతో పాటు గ్రామంలో సచివాలయం వద్ద రైతులకు కందులు పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు ఉచితంగా కందులు అందజేస్తోందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క రైతు వేరుసెనగకు అంతర పంటగా లేదా పూర్తి స్థాయిలో కంది సాగు చేసుకోవాలన్నారు. స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అలాగే గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాల కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏఎన్ఎం వారికి అందుబాటులో ఉంటూ సూచనలు చేయాలన్నారు. మరోవైపు గ్రామంలోని పాఠశాలలో పిల్లలకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాల పై అంతటా సంతోషం కనిపిస్తోందన్నారు. గ్రామస్థులు తెలిపిన వాటర్ ట్యాంక్ తో పాటు ఇతర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం పార్టీలు చూసి పథకాలు అమలు చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నారన్నారు. వైసీపీ పార్టీ పేరు చెప్పి వితంతువులకు కూడా పింఛన్లు రాకుండా చేశారన్నారు. త్వరలోనే వీరందరికీ న్యాయం చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఉన్న బూత్ ఇన్ ఛార్జిలు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పథకాలు వివరించడంతో పాటు వారి సమస్యలు కూడా తెలుసుకోవాలన్నారు. అవన్నీ తమ దృష్టికి తీసుకొస్తే.. కచ్చితంగా పరిష్కరిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుకున్న ప్రకారం ప్రతి ఇంటి స్పందన తెలిసే విధంగా యాప్ లో అప్ లోడ్ చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# 30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించారు

**● ఏడాది పాలనలో ఎమ్మెల్యే దగ్గుపాటి పనితీరుపై ప్రజల ప్రశంసలు**



అనంతపురం (చైతన్యరథం): 30 ఏళ్ల సమస్యకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారని అనంతపురం అర్బన్ నియోజకవర్గం రుద్రంపేట పంచాయతీ పరిధిలోని చంద్రబాబు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలన తొలి అడుగు- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, అనంతపురం నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు లక్ష్మీనారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఆయన ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. తమకు ప్రభుత్వం నుంచి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని కొందరు చెప్పగా మరికొందరు స్థానికంగా ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. అలాగే కొన్ని కారణాలతో పథకాలు అందని వారి వివరాలను కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి సేకరించారు. మరోవైపు గతంలో మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించిన సమయంలో తమకు ట్రాన్స్ ఫార్మర్ సమస్య ఉందని ఓ మహిళ చెప్పగా దానిని పరిష్కరించడంతోపాటు కాలనీలో విద్యుత్ లైన్లన్నీ మార్చివేశారు. దీనిని గుర్తు చేస్తూ మాట ఇస్తే దానిమీద నిలబడే నాయకుడు ఎమ్మెల్యే దగ్గుపాటి అని కాలనీవాసులు అన్నారు. ఒక మహిళ ఒకింత ఉద్వేగంగా మాట్లాడుతూ గతంలో తన ఇంటి పక్కన ట్రాన్స్ ఫార్మర్ ఉండని ప్రాణాపాయ స్థితిలో ఉన్నామని చెబితే మీరు ఐదు మంది చచ్చిపోతారంటే ట్రాన్స్ ఫార్మర్ మార్చాలా అంటూ ఎగతాళి చేశారని గుర్తు చేసుకున్నారు. అదే ఎమ్మెల్యే దగ్గుపాటికి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సమస్యను పరిష్కరించాలన్నారు. తాము ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఏడాది కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని అన్నారు. అన్నదాత సుఖీభవ, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలను రెండు నెలల లోపు అమలు చేస్తామని స్పష్టం చేశారు. గతంలో జగన్ రెడ్డి తాడేపల్లి కొంప నుంచి పాలన సాగిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్నారన్నారు. అమరావతి నిర్మాణం పూర్తి చేయకుండా మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించారని కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే 40 వేల కోట్లకు పైగా అమరావతిలో ఖర్చుచేసి వేగంగా నిర్మాణం చేపడుతున్నారన్నారు. 2029 కంతా అమరావతి నిర్మాణం పూర్తవుతుందన్నారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు విషయంలో గత ఐదేళ్లలో ఒక అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు 2027 కల్లా పూర్తి చేసే విధంగా పనులు చేస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చారని 8.50 లక్షల మందికి ఉద్యోగాలు కూడా కల్పించారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించి 2,500 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. మంత్రి నారా లోకేష్ చొరవతో విద్యా వ్యవస్థలో అనేక మార్పులు వస్తున్నాయని తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ ఇచ్చారన్నారు. గతంలో తాము చేసిన అభివృద్ధిని సరిగా చెప్పుకోలేకపోయామని... ఈసారి ఆ తప్పు జరగనివ్వమని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, జయరాం నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొద్దీన్, టీఎన్టీయుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రష్యా చమురుతో ముడిపెడుతూ అమెరికా ఆంక్షలు

**- భారత్ ఆందోళన తెలియజేశాం - చర్చలు జరుపుతున్నాం: విదేశాంగ మంత్రి జై శంకర్**

వాషింగ్టన్: రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకునే దిగుమతులపై 500 శాతం పన్నుతో ఆర్థిక బంకర్ బస్టర్ బాంబు వేస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం ప్రవేశపెట్టిన కొత్త ఆంక్షల బిల్లుపై భారత్ స్పందించింది. క్వాడ్ సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం అమెరికా రాజధాని వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ దీనిపై మాట్లాడారు. తమ ఆందోళనలను ఆ సెనెటర్ తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు.

అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లును ప్రతిపాదించిన లిండ్సే గ్రాహంతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. చర్చలు ఫలిచకపోతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాల్సిందేనన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జఠిలం చేసింది. రష్యా నుంచి చమురు



కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకునే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లిండ్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధంలా ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది.

ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించనున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్–అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ ఈ పరిణామాలు కీలకంగా మారాయి.

**భారత్‌పై ప్రభావం**

భారత్, ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతి, వినియోగ దేశంగా ఉంది. మధ్యప్రాచ్యం నుంచి చమురు దిగుమతి చేసుకునే భారత్.. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దాడి తర్వాత రష్యా నుంచి చమురు కొనుగోళ్లను పెంచింది. రష్యా చమురు తక్కువ ధరకు లభ్యం కావడంతో భారత్ దిగుమతులు 1 శాతం నుంచి 40–44 శాతానికి పెరిగాయి. జూన్‌లో రష్యా నుంచి భారత్ రోజుకు 2–2.2 మిలియన్ బ్యారెల్స్ చమురు దిగుమతి చేసుకుంది. ఇది గత రెండేళ్లలో అత్యధికం.

# కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు

**బీహార్, గుజరాత్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం - ఆప్ చీఫ్ కేజ్రీవాల్ స్పష్టీకరణ**



అహ్మదాబాద్: కాంగ్రెస్‌లో తమకు పొత్తు లేదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికలకే పరిమితం అని, అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ స్వతంత్రంగా పాల్గొంటుందని ఆయన వెల్లడించారు. త్వరలో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీపై ఆధారపడకుండా ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన 'ఇండియా' కూటమి కేవలం గతఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది మాత్రమేనన్నారు. గురువారం ఆయన అహ్మదాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార బీజేపీకి కాంగ్రెస్ సహకరించిందని ఆరోపించారు. 2027లో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ చేసి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు ఇప్పుడు బీజేపీ, కాంగ్రెస్‌ను కాకుండా ఆప్ వైపే చూస్తున్నారన్నారు.

కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు. ఒకవేళ ఏదైనా పొత్తు ఉందనుకుంటే..గుజరాత్‌లోని విశావదర్ ఉప ఎన్నికల్లో వాళ్లెందుకు మాపై పోటీ చేశారు? మమ్మల్ని ఓడించాలని చూశారు. ఓట్లు చీల్చి ఆప్‌ను డించేందు కు కాంగ్రెస్‌ను బీజేపీ పంపించింది. అందులో కాంగ్రెస్ విఫలమయింది. 'ఇండియా' కూటమి కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే. ఇప్పుడు మా వైపు నుంచి ఎలాంటి పొత్తు లేదని కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఇటీవల గుజరాత్‌లోని విశావదర్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ నేత గోపాల్ ఇటాలియ విజయం సాధించిన విషయం తెలిసిందే. బీజేపీ అభ్యర్థి కిరీట్ పటేల్‌పై 17వేల ఓట్ల మెజార్టీతో ఆప్ అభ్యర్థి విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి నితిన్ రణ్పారియాకు కేవలం 5501 ఓట్లు మాత్రమే వచ్చాయి.

గుజరాత్లో గురువారం నుంచి గుజరాత్ జోడో అభియాన్‌ను ప్రారంభిస్తున్నట్లు కేజ్రీవాల్ తెలిపారు. దీని ద్వారా ప్రజలు తాము ఇచ్చిన నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ఆప్‌లో చేరొచ్చన్నారు. తమ కార్యకర్తలు కూడా ప్రతి ఇంటిని సందర్శిస్తారన్నారు. ఆప్ యువకుల పార్టీ అని, అవినీతి రహిత గుజరాత్‌ను కోరుకునే యువత పెద్ద సంఖ్యలో తమతో కలిసి రావాలని ఈ సందర్భంగా కేజీవాల్ విజ్ఞప్తి చేశారు.

కాగా కేజ్రీవాల్ చేసిన ఈ ప్రకటన బీహార్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు, ఆమ్ ఆద్మీ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు, బీహార్‌లోని కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మాత్రమే తన ఉనికిని చాటుకుంది. కానీ ఈసారి అన్ని అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగా పోటీ చేయాలనే నిర్ణయం ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ నిర్ణయం మహా కూటమి, ఎన్డీఏ రెండింటికీ కొత్త సవాళ్లను తెస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## వారసుడి ఎంపికపై దలైలామాదే తుది నిర్ణయం

**- స్పష్టం చేసిన భారత్**

న్యూఢిల్లీ: టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపికకు కచ్చితంగా తమ ఆమోదముద్ర కావాలంటూ చైనా చేసిన డిమాండ్‌ను భారత్ తోసిపుచ్చింది. 15వ దలైలామాను ఎన్నుకునే అధికారం పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని, ఆ అధికారం ఇంకెవరికీ లేదని స్పష్టంచేసింది. కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ఈ మేరకు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం, అందులో జోక్యం చేసుకొనే హక్కు ఎవరికీ లేదు. ఆ నిర్ణయం పూర్తిగా ఆయన చేతుల్లోనో లేదా ఆ సంస్థ మాత్రమే చేస్తుంది. దలైలామా స్థానం టిబెటన్లకు మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ ఎంతో ముఖ్యమైనదని రిజిజు పేర్కొన్నారు. దలైలామా 90వ పుట్టిన రోజు కార్యక్రమాలు బుధవారం హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల సుల్గాగా ఖాంగ్ ఆలయంలో ప్రారంభమయ్యాయి. దీనికి భారత్ తరపున రిజిజు, జనతాదళ్ (యునైటెడ్) నాయకుడు లల్లన్ సింగ్‌లు హాజరుకానున్నారు.

తన వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని బుధవారం దలైలామా సోషల్ మీడియాలో పోస్టు ద్వారా తెలిపారు. భవిష్యత్తు గురువును గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్టు మాత్రమే గుర్తిస్తుందని, మరెవరికీ ఈ విషయంలో జోక్యం చేసుకునే అధికారం లేదని పరోక్షంగా చైనాకు తేల్చి చెప్పారు. ఈ ప్రకటన చేసిన కొన్ని గంటల్లోనే చైనా దీనిపై స్పందించింది. తర్వాత దలైలామా ఎంపికకు తమ ఆమోదముద్ర ఉండాల్సిందేనని డిమాండ్ చేసింది. వారసుడి గుర్తింపు కార్యక్రమాన్ని చైనా విధానాలను అనుసరించి నిర్వహించాలని పేర్కొంది.

1950లో టిబెట్‌ను చైనా ఆక్రమించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి భారత్‌లోని ధర్మశాలలో దలైలామా ఆశ్రయం పొందుతున్నారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ చెప్పుచేతల్లో ఉండే దలైలామాను వారసుడిగా ఎంపిక చేయాలని బీజింగ్ ఎప్పటినుంచో ప్రయత్నిస్తుంది. చైనా ఎత్తుగడలను గమనించిన దలైలామా వారసుడిని ఎంపిక చేసే ప్రక్రియ తమదేనని తేల్చిచెప్పారు.

## భాగాలను విడదీసి తరలించాల్సిందే

**- ఎఫ్-35 బీ ఫైటర్ జెట్‌పై బ్రిటన్ నిర్ణయం**

**- 20 రోజులుగా తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో నిలిచిన యుద్ధ విమానం**

తిరువనంతపురం: బ్రిటన్‌కు చెందిన శక్తిమంతమైన ఫైటర్ జెట్ ఎఫ్–35 బీ విమానం ఒకటి మొరాయించి దాదాపు 20 రోజులుగా కేరళలోని తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో నిలిచిపోయిన సంగతి తెలిసిందే. దీన్ని మరమ్మతు చేసేందుకు యూకే నుంచి నిపుణుల బృందం వచ్చినా ఫలితం కన్పించట్లేదు. దీంతో బ్రిటిష్ నేవీ ప్రత్యామ్నాయ చర్యలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. విమానాన్ని ఎయిర్ లిఫ్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం అతిపెద్ద సీ–17 గ్లోబ్‌మాస్టర్ రవాణా విమానాన్ని భారత్‌కు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న చోటనే దీన్ని మరమ్మతు చేసేందుకు వీలుపడకపోవడంతో.. ఫైటర్ జెట్ భాగాలను విడదీసి తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక, ఇన్ని రోజుల పాటు యుద్ధ విమానాన్ని ఎయిర్‌పోర్టులో నిలిపినందుకు గానూ.. పార్కింగ్, హ్యాంగర్ బకాయిలను భారత్‌కు చెల్లిస్తామని యూకే నేవీ తెలిపినట్లు సమాచారం. అయితే, అది ఎంత మొత్తం అనేది ప్రభుత్వం నిర్ణయించనుంది.

గత నెల ఇండో–యూకే నేవీ విన్యాసాల్లో పాల్గొన్న ఈ ఎఫ్–35బీ విమానంలో సమస్య తలెత్తింది. దీంతో జూన్ 14వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశారు. తొలుత ప్రతికూల వాతావరణం, ఇంధన కొరతతో దీన్ని అత్యవసరంగా దించినట్లు వార్తలు వచ్చాయి. కానీ, ఫైటర్ జెట్ లో ఇంజినీరింగ్ సమస్య ఉన్నట్లు ఆ తర్వాత యూకే అధికారులు వెల్లడించారు. దీనికి మరమ్మతులు చేయడానికి అదే రోజు రాత్రి బ్రిటన్ నుంచి పుణులు వచ్చారు. వారు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అప్పటి నుంచి దాదాపు 20 రోజులుగా ఈ ఫైటర్ జెట్ ఎయిర్‌పోర్టులోనే ఉంది. ఎఫ్–35 బీ అనేది 5వ తరం స్టెల్త్ ఫైటర్ జెట్. ఈ యుద్ధ విమానానికి షార్ట్ టేకాఫ్ తో పాటు వర్టికల్ ల్యాండింగ్ సామర్థ్యం ఉంది. అమెరికా సహా అతికొద్ది దేశాల సైన్యం వద్దే ఈ ఫైటర్ జెట్ ఉంది.

## కోవిడ్ వ్యాక్సిన్లు సురక్షితమే: సీరం



ముంబై: కోవిడ్ వ్యాక్సిన్లపై మరోసారి ఆందోళనలు నెలకొంటున్న వేళ ప్రముఖ టీకాల తయారీ సంస్థ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (సీఐఐ) స్పందించింది. వ్యాక్సిన్లు సురక్షితమేనని శాస్త్రీయంగానూ రుజువైందని స్పష్టం చేసింది. ఆకస్మిక మరణాలకు కోవిడ్ టీకాలకు మధ్య సంబంధం లేదని కేంద్ర ప్రభుత్వం జరిపించిన రెండు సమగ్ర అధ్యయనాల్లో తేలిన విషయాన్ని గుర్తుచేసిన సీరమ్.. వాటిని ధ్రువీకరిస్తున్నామని పేర్కొంది.

కర్ణాటకలోని హసన్ జిల్లాలో గుండె సంబంధిత సమస్యలతో ఇటీవల నెల రోజుల వ్యవధిలోనే 20 మంది మరణించడాన్ని కోవిడ్ టీకాతో ముడిపెడుతూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆందోళనలకు దారితీశాయి. వీటిపై కేంద్ర ఆరోగ్యశాఖ ఇప్పటికే స్పష్టతనివ్వగా తాజాగా ఎయిమ్స్ వైద్యులు కూడా టీకాల పనితీరుపై మాట్లాడారు.

**టీకాలతో సంబంధం లేదు: గులేరియా**

ఆకస్మిక మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్లకు సంబంధం లేదని ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డా. రణ్‌దీప్ గులేరియా స్పష్టం చేశారు. ఆకస్మిక గుండెపోటు కారణంగా యుక్తవయసువారు చనిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీటిపై ఇప్పటికే అధ్యయనాలు జరిగాయి. భారతీయ వైద్య పరిశోధన మండలి, ఎయిమ్స్ ఆధ్వర్యంలో జరిగిన రెండు సమగ్ర అధ్యయనాల్లో ఆకస్మిక మరణాలకు కోవిడ్ టీకాలకు సంబంధం లేదని తేలింది. అన్ని టీకాలు, ఔషధాలతో కొన్ని దుష్పరిణామాలు ఉన్నట్లే.. ఈ టీకాలకు కొన్ని ఉంటాయి. కానీ, గుండెపోటు మరణాలకు వీటికి సంబంధం లేదు. ఈ విషయాన్ని ఏ అధ్యయనం వెల్లడించలేదని పేర్కొన్నారు.

**ఎటువంటి హాని లేదు**

కోవిడ్ వ్యాక్సిన్‌తో ప్రయోజనం తప్ప ఎటువంటి హాని లేదని స్పష్టంగా రుజువైందని ఢిల్లీ ఎయిమ్స్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ తెలిపారు. గుండెపోటుకు సంబంధించి యువకులు, వృద్ధులకు కారణాలు వేరుగా ఉంటాయనే విషయం మనందరికీ తెలుసు. వాస్తవానికి ఆకస్మిక గుండెపోటు ముప్పు కోవిడ్ టీకాలు తీసుకున్న వారికి తక్కువగా ఉన్నట్లు ఐసీఎంఆర్, ఎయిమ్స్ అధ్యయనాల్లో తేలిందని వెల్లడించారు.

మరోవైపు యుక్తవయసువారి ఆకస్మిక మరణాలకు జీవన శైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే కారణం తప్పితే కోవిడ్ వ్యాక్సిన్ కాదని కేంద్ర వైద్య–ఆరోగ్యశాఖ వెల్లడించింది. దేశీయంగా తయారైన కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తున్నాయని, తీవ్ర దుష్పరిణామాలు సంభవించిన ఉదంతాలు అత్యంత అరుదుగా కనిపించాయని ఐసీఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం అధ్యయనాలు వెల్లడించినట్లు వివరించింది.




# ఫెర్రీ మునక

### బాలి సమీపంలో 38మంది గల్లంతు

ఇండోనేసియాలోని బాలి సమీపంలో 65మందితో ప్రయాణిస్తున్న ఫెర్రీ సముద్రంలో మునిగిపోయింది. వీరిలో నలుగురు మృతి చెందగా.. 38మంది గల్లంతయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పు జావాలోని కేటాపాంగ్ పోర్టునుంచి బాలిలోని గిలిమనుకకు ఈ ఫెర్రీ ప్రయాణిస్తుంది. బయలుదేరిన 30 నిమిషాలకే ప్రమాదం సంభవించింది. ఇందులో 53మంది ప్రయాణికులు, 12మంది సిబ్బందితో పాటు 22 వాహనాలు, 14 ట్రక్కులు ఉన్నాయి. ఘటన అనంతరం అధికారులు అప్రమత్తమయ్యారు. రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. అపస్మారక స్థితిలో ఉన్న 23మందిని రక్షించారు. మిగిలిన వారిని రక్షించేందుకు అధికారులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. పెద్దఎత్తున అలలు వస్తుండటంతో సహాయక చర్యలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

ఇండోనేసియా 17 వేలకు పైగా దీవుల సముదాయం. ఇక్కడ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లడానికి ఫెర్రీలు, పడవలనే ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే, భద్రతా ప్రమాణాలు సరిగా పాటించకపోవడం, సామర్థ్యానికి మించి ఎక్కించడం వంటి కారణాలతో తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతుంటాయి. 2018లో సామర్థ్యానికి మించి ఓ పడవలో 200మంది ప్రయాణించడంతో అది బోల్తా పడింది. ఆ ఘటనలో 150 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.

### రష్యాకు మద్దతుగా

# మళ్లీ కిమ్ సేన

### 30వేలమంది సైనికులను పంపేందుకు నిర్ణయం?

ఉక్రెయిన్‌పై జరుగుతున్నయుద్ధంలో రష్యాకు మద్దతుగా మరో 30,000 మంది వరకు సైనికులను పంపేందుకు ఉత్తర కొరియా సిద్ధమైంది. కీవ్ ఇంటెలిజెన్స్ వర్గాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని అమెరికా ఛానెల్ సీఎన్ఎన్ వెల్లడించింది. రానున్న కొన్ని నెలల్లో ఈ సైనిక బృందాలు రష్యాలోని యుద్ధరంగానికి చేరుకోనున్నాయి. గతేడాది క్రస్క్ ప్రాంతంలోకి ఉక్రెయిన్ సేనలు చొచ్చుకురావడంతో.. నవంబర్‌లో దాదాపు 11,000 మంది సైనికులను కిమ్ ప్రభుత్వం పంపించింది.అందులో సుమారు 4,000 మంది వరకు యుద్ధభూమిలో చనిపోవడమో.. గాయపడటమో జరిగిందని సీఎన్ఎన్ వెల్లడించింది. ఉత్తర కొరియానుంచి సైనికులను రవాణా చేసేందుకు ఇప్పటికే రష్యా ట్రాన్స్ పోర్టు విమానాలు సిద్ధమవుతున్నాయని ఉక్రెయిన్ ఇంటెలి జెన్స్ వర్గాలు వెల్లడించాయి. వీరిని సైబిరియా మీదుగా ఉక్రెయిన్‌లోకి చేర్చనున్నాయి. గతేడాది సైనికులను తరలించేందుకు వాడిన నౌక ఒకటి తిరిగి రష్యా ఓడరేవు లో లంగరువేయడం,ఉత్తరకొరియా సునాన్ ఎయిర్‌పోర్టులో మాస్కో కార్గో విమానం కనిపించడం అనుమానాలను బలపరుస్తోంది. ఇటీవల ఉక్రెయిన్ రక్షణమంత్రి రుస్టెమ్ ఉమెరోవ్ మాట్లాడుతూ కిమ్ జోంగ్ ఉన్ తన అత్యున్నత దళాలను రష్యాకు సహాయంగా పంపించి స్వదేశాన్ని సమ స్యల్లో పడేస్తున్నారన్నారు. అంతేకాదు.. ప్యాంగ్యాంగ్ సేనల ను చూస్తే.. రష్యా సొంత సైనిక సమీకరణలో సమస్యలున్న విషయంతెలుస్తోందని చెప్పారు. ఉత్తరకొరియా -రష్యాల మధ్య సైనిక సహకార ఒప్పందంజరిగి ఏడాది పూర్తయింది. ఈసందర్భంగా ప్యాంగ్యాంగ్‌లోని గ్రాండ్ థియేటర్‌లో ఓ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఉత్తరకొరియా సైని కులు రష్యా సరిహద్దులో చేసిన పోరాటాలను గుర్తుచేసుకా న్నారు. ఈ కార్యక్రమంలో ఉ.కొరియా నియంత కిమ్ సహా రష్యా ప్రతినిధులు పాల్గొన్నారు.



# క్షణక్షణం భయం భయం

## జపాన్ టొకార దీవుల్లో భూకంపనాల అలజడి

జపాన్ టొకార దీవుల్లోని నివాసులు వరుస భూకంపనాలతో అల్లాడిపోతున్నారు. రెండు వారాల వ్యవధిలో గంటకు సగటున మూడుకంటే ఎక్కువసార్లు భూమి కంపించడంతో.. ఎప్పుడేం ఉపద్రవం ముంచుకొస్తుందోనని ఆందోళన పడుతున్నారు. టొకార దీవుల్లో జూన్ 21నుంచి భూఫలకాల కదలికలు చురుగ్గా ఉన్నట్టు అధికారులు ప్రకటించారు. బుధవారం సైతం ఇక్కడ 5.5 తీవ్రతతో భూకంపం వచ్చింది. సునామీ హెచ్చరికలు జారీ చేసినా.. తర్వాత ఆపేశారు. అత్యవసరమైతే ప్రజలను అక్కడినుంచి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం నాలుగ్గంటల సమయానికి గత రెండువారాలుగా నమోదైన భూ ప్రకంపనల సంఖ్య 900 అని జపాన్ వాతావరణశాఖ ఏజెన్సీ అధికారి అయాటకా ఎబిటా పేర్కొన్నారు. మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే టొకార దీవుల్లో జనావాసాలు తక్కువగా ఉండటం ఒక్కటే ఊరటనిచ్చే అంశం. ఇక్కడివారిని ఏ క్షణమైనా తరలించేందుకు వీలుగా అధికారులు సిద్ధం చేశారు. ప్రజలు తరచూ వస్తున్న ప్రకంపనలతో విసిగిపోయారని ఆ గ్రామాధికారి వెల్లడించారు. జూన్ 23న అత్యధికంగా ఒక్కరోజులో 183సార్లు భూమి



కంపించింది. తమకు ఎప్పుడూ భూమి కదిలిస్తున్నట్టే అనిపిస్తోందని ఓ బాధితుడు స్థానిక మీడియాకు వెల్లడించాడు. గతేడాది ఇదే దీవుల్లో 346సార్లు భూమి కంపించింది. మొత్తం 12 దీవులు ఇక్కడ ఉన్నాయి. వీటిల్లో ఏడుచోట్లే ప్రజలు నివశిస్తున్నారు. వీరి సంఖ్య సుమారు 700 మంది. ప్రపంచంలోనే అత్యధిక భూకంపాలు నమోదయ్యే ప్రదేశాల్లో జపాన్ ఒకటి. పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ అనే ప్రదేశంలోని ప్రధాన భూ ఫలకాలపై ఈ దేశం ఉంది. ఇక్కడ ఏడాదికి 1500 వరకు ప్రకంపనలు నమోదు అవుతుంటాయి. ఈ వారం అక్కడి ప్రభుత్వం ఓ భారీ భూకంపాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధపడాల్సిన అవసరం ఉందని వెల్లడించింది.

# భారత్‌కు ప్రమాద ఘంటికలు

### అమెరికాతో జాగ్రత్త అని సూచిస్తున్న జీటీఆర్ఐ



భారత్ వాణిజ్య లక్ష్యాలకు వియత్నాంతో అమెరికా చేసుకొన్న ఒప్పందం ఓ హెచ్చరికగా మారింది. తాజాగా వియత్నాంతో వాణిజ్య ఒప్పందం కుదిరినట్టు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతో ఆసియానుంచి ఎగుమతులు చేసే దేశాల్లో కొంత ఆందోళన మొదలైంది. భారత ఎగుమతిదారులు జాగ్రత్తగా ఉండాలని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ ఓ రిపోర్టును ప్రచురిం చింది. తాజాగా వాషింగ్టన్-హనోయ్‌ల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం టారిఫ్‌లు గణనీయం గా తగ్గనున్నాయి.వియత్నాంనుంచిఎగుమతి అయ్యే అన్నిరకాల వస్తువులపై అమెరికాలో 20శాతం టారిఫ్ విధించనున్నారు.దీంతో అది చేసే 135బిలి యన్ డాలర్ల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. వాస్తవానికి హనోయ్ వాణిజ్యంలో భారత్‌కు పోటీదారే అయినా.. ప్రాంతీయంగా విలువ జోడింపు రంగంలో మంచి భాగస్వాములు. తాజా ఒప్పందం భారత్ విషయంలో ప్రమాద ఘంటికలు మోగించడంతోపాటు.. వ్యూహాత్మక ప్రభావం చూపనుందని జీటీఆర్ఎ పేర్కొంది.

#### హనోయ్‌కి చేదు గుళిక..

తాజా అగ్రిమెంట్‌తో వియత్నాంతో ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని (బీటీఏ) అమెరికా భర్తీ చేయనుంది. పాత ఒప్పందం ప్రకా రం ఆ దేశ సరకులపై ప్రిఫరెన్షియల్ యాక్సెస్ కింద అగ్రరాజ్యంలో కేవలం 2నుంచి 10శాతం మధ్య టారిఫ్‌లే విధించేవారు. వీటిల్లో ముఖ్యంగా వస్త్రాలు,ఫుట్వేర్,సీఫుడ్, ఫర్నీచర్ వంటివి ఉండేవి. పాత బీటీఏ ప్రకారం వియత్నాం ఎగుమతులు 800 మిలియన్ డాలర్ల నుంచి 135 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇప్పుడు తాజా ఒప్పందం ప్రకారం పన్ను రేట్లు పెరగడంతో గతంలో వలే ఎగుమతులు ఉండకపోవచ్చు. అంతేకాదు.. చైనావంటి దేశాల్లో తయారై వియత్నాం మార్గంగా వచ్చే సరకులపై ఏకంగా 40శాతం పన్ను వసూలు చేయాలని తాజా డీల్లో నిర్ణయించారు. ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో గతంలో వియత్నాంను చైనా కాలనీగా అభివర్ణించిన విషయం తెలిసిందే. ఇక తాజాగా ఒప్పందం కుదిరినట్టు వియత్నాం వెల్లడించింది కానీ.. తుది నిబంధనలు మాత్రం పేర్కొనలేదు.

#### భారత్‌కు అప్రమత్తత అవసరం..

ఇక అమెరికాతో వాణిజ్య చర్చలు జరుగుతున్న ఈ సమయం భారత్‌కు అత్యంత కీలకమైంది. న్యూఢిల్లీ తరపున వీటిల్లో పాల్గొంటున్నవారు అప్రమత్తంగా వ్యవహరించి వియత్నాం ఒప్పందం నుంచి నేర్చుకోవాలని జీటీఆర్ఐ వెల్లడించింది. ముఖ్యంగా ఇప్పటివరకు లభించే టారిఫ్ రాయితీలు హఠాత్తుగా తొలగిపోవడం, సరకుల రవాణాపై అస్పష్టమైన నిబంధనలు, అన్నింటిపైనా ఒకే రేటుతో పన్ను విధింపు వంటివి దీర్ఘకాలిక వాణిజ్య స్థిరత్వాన్ని దెబ్బతీస్తాయి. వియత్నాం ఒప్పందంలోని లోటుపాట్లను భారత్ వాణిజ్య వ్యూహకర్తలు పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని జీటీఆర్ఐ సూచించింది.

# షికాగోలో కాల్పులు

### నలుగురి దుర్మరణం

అమెరికాలోని షికాగోలో కాల్పులు కలకలం రేపాయి. గుర్తు తెలియని దుండగుడు జరిపిన కాల్పుల్లో నలుగురు మృతి చెందగా.. 14 మందికి గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. చికాగోలోని రివర్ నార్త్ పరిసరాల్లో ఉన్న ఓ రెస్టారెంట్ దగ్గర ఓ ఆల్బమ్ రిలీజ్ పార్టీ జరుగుతోంది. అదే సమయంలో అక్కడ లాంజ్‌లో ఉన్నవారిపై ఓ దుండగుడు కాల్పులు జరిపి పారిపోయినట్టు పోలీసులు వెల్లడించారు. మొత్తంగా 13మంది మహిళలు, ఐదుగురు పురుషులపై కాల్పులు జరగ్గా.. వీరిలో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయినట్టు చెప్పారు. బాధితుల వయసు 21-32 మధ్య ఉందని.. వీరిని స్థానిక ఆసుపత్రులకు తరలించినట్లు పేర్కొన్నారు.



## హమస్థాన్ ఉండదు..

# హమాసూ ఉండదు!

### పూర్తిగా తుడిచిపెట్టేస్తామంటున్న నెతన్యాహు

హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. గాజాలో 60 రోజులపాటు కాల్పుల విరమణకు అవసరమైన షరతులను ఇజ్రాయెల్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తరుణంలో ఈ స్పందన వచ్చింది. "హమాస్ ఉండదు.. హమస్థాన్ ఉండదు. ఆ విషయంలో మేం వెనక్కి తగ్గబోం. ఆ సంస్థను తుడిచిపెట్టేస్తాం" అని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ నెతన్యాహు వ్యాఖ్యలు చేశారు. యుద్ధాన్ని నిలువరించడానికి ఈజిప్ట్, ఖతార్‌నుంచి వస్తున్న కాల్పుల విరమణ ఒప్పందాలను హమాస్ పరిశీలిస్తున్న దశలో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఓకే చెప్పిందని, హమాస్ కూడా అంగీకరించాలని ఇటీవల ట్రంప్ ప్రతిపాదించారు. అందుకు తాము సిద్ధమేనని చెప్పిన హమాస్.. గాజాపై యుద్ధాన్ని శాశ్వతంగా ఇజ్రాయెల్ ముగిస్తా మంటేనే సంధి చేసుకుంటామని స్పష్టం చేసింది.గాజా భూభాగాల నుంచి ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా వెనక్కివెళితే దానికి బదులుగా మిగిలిన 50మంది బందీలను విడుదల చేస్తామని తీవ్రవాద సంస్థ ప్రతినిధి తాహెర్ అల్-నును తెలిపారు. యుద్ధాన్ని ముగిస్తామంటే చర్చలకు సిద్ధమేనని వెల్లడించారు.అయితే, ఆయుధాలు అప్పగించి హమాస్ లొంగిపోవాలని, పాలస్తీనాను వీడి వెళ్లిపోవటానికి అంగీకరిస్తేనే 60రోజుల కాల్పుల విరమణకు అంగీకరిస్తామని ఇజ్రా యెల్ తెలిపింది. యుద్ధానంతరం గాజాలో హమాస్ కనిపించడానికి వీల్లేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టంచేశారు.

- తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులకు ఆలౌట్
- సెంచరీ చేజార్చుకున్న జడేజా
- ఆకాశ్ దీప్‌కు రెండు వికెట్లు, ఇంగ్లాండ్ 77/3
- రెండో టెస్ట్‌లో టీమిండియా ఆధిపత్యం

# గిల్ డబుల్.. భారత్ జిగేల్!



ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న రెండో టెస్ట్‌లో టీమిండియా ఆధిపత్యం చూపిస్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ డబుల్ సెంచరీతో అదరగొట్టడంతో తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగుల భారీ స్కోరు చేసిన ఇండియా బౌలింగ్‌లోనూ రాణించి ప్రత్యర్థికి కళ్లెం వేసింది. జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో జట్టులోకి వచ్చిన ఆకాశ్‌దీప్ ఇన్నింగ్స్ మూడో ఓవర్లో వరస బంతుల్లో ప్రమాదకర బెన్ డకెట్ (0), ఓలీ పోప్ (0)ను ఔట్ చేశాడు. నిలకడగా ఆడుతున్న జాక్ క్రాలీ (19)ని ఎనిమిదో ఓవర్‌లో మహ్మద్ సిరాజ్ పెవిలియన్‌కు పంపించాడు. దీంతో 25 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి ఇంగ్లాండ్ కష్టాల్లో పడింది. తరువాత జో రూట్ (18, 37 బంతుల్లో ) హారీ బ్రూక్స్ (30, 53 బంతుల్లో) మరో వికెట్ పడకుండా రెండో రోజు ఆట ముగించటంతో ఇంగ్లాండ్ 77/3 స్కోరుతో నిలిచింది. మూడో రోజు బౌలర్లు మరింత మెరుగ్గా రాణిస్తే టీమిండియాకు భారీ ఆధిక్యం లభించే అవకాశం ఉంటుంది. తద్వారా మ్యాచ్‌పై పట్టు బిగించవచ్చు.

**గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్**

కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టెస్ట్ కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీ సాధించడంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. 310/5తో రెండో రోజు గురువారం ఆటను ప్రారంభించిన భారత్ 587 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ డబుల్ సెంచరీ (ఓవర్ నైట్ స్కోరు 114)తో అలరించాడు. అతడు 387 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్సులతో 269 పరుగులు చేశాడు. గిల్ ఎంతో ఓర్పు, సంయమనంతో చూడ చక్కని ఇన్నింగ్స్ ఆడి భారీ స్కోరుకు బాటలు వేశాడు. ఓవర్ నైట్ స్కోరు 41తో క్రీజులోకి వచ్చిన రవీంద్ర జడేజా (89, 137 బంతుల్లో 10 ఫోర్లు) సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. భోజన విరామానికి ముందు జోష్ టంగ్ బౌలింగ్‌లో జడేజా ఔటయ్యాడు. దీంతో ఆరో వికెట్‌కు 203 పరుగుల భాగస్వామ్యానికి (279 బంతుల్లో) తెరపడింది.

వాషింగ్టన్ సుందర్ (42: 103 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. గిల్, సుందర్ జోడీ ఏడో వికెట్‌కు 44 పరుగులు (189 బంతుల్లో) జోడించింది. తొలి రోజే యశస్వి జైస్వాల్ (87) అదరగొట్టిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ 3, క్రిస్ వోక్స్ 2, జోష్ టంగ్ 2, బ్రైడన్ కార్స్, బెన్ స్టోక్స్, జో రూట్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

**డబుల్ సెంచరీతో పలు రికార్డులు**

టెస్టుల్లో గిల్‌కు ఇది తొలి డబుల్ సెంచరీ. ఈ డబుల్ సెంచరీతో గిల్ అనేక రికార్డులు నెలకొల్పాడు. విరాట్ కోహ్లిని అధిగమించి టెస్టుల్లో అత్యధిక స్కోరు చేసిన భారత కెప్టెన్‌గా గిల్ రికార్డులకెక్కాడు. కోహ్లి 2016లో పుణె వేదికగా జరిగిన టెస్టులో 254 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇప్పుడు 269 పరుగులతో గిల్ దానిని అధిగమించాడు. ఇక, ఇంగ్లాండ్‌లో అత్యధిక స్కోరు చేసిన టీమిండియా కెప్టెన్‌గానూ గిల్ ఘనత సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు అజహరుద్దీన్ పేరిట ఉండేది. అజహరుద్దీన్ 1990లో ఓల్డ్ ట్రాఫోర్డ్ 179 పరుగులు పరుగులు చేశాడు. కాగా ఇంగ్లాండ్‌లో అత్యధిక స్కోరు చేసిన భారత క్రికెటర్‌గా గిల్ నిలవటం మరో విశేషం.

అంతేకాదు, విరాట్ కోహ్లి తర్వాత విదేశీ గడ్డపై టెస్టుల్లో డబుల్ సెంచరీ చేసిన రెండో భారత కెప్టెన్‌గానూ గిల్ నిలిచాడు. 2016లో కోహ్లి వెస్టిండీస్‌పై సరిగ్గా 200 పరుగులు చేసి ఔటయ్యాడు. సేనా (సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో ద్వి శతకం చేసిన తొలి ఆసియా కెప్టెన్‌గానూ గిల్ ఘనత సాధించాడు. టెస్టుల్లో డబుల్ సెంచరీ చేసిన ఆరో భారత కెప్టెన్‌గా నిలిచాడు. అంతకుముందు విరాట్ కోహ్లి (7), మన్సూర్ అలీ ఖాన్, సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, ధోనీ ఒక్కో డబుల్ సెంచరీ సాధించారు. 2003 తర్వాత ఇంగ్లాండ్‌లో ద్వి శతకం చేసిన తొలి విదేశీ కెప్టెన్ గిలే కావడం విశేషం.

**కుర్రాళ్లు అద్భుతంగా ఆడారు: సచిన్**



ఇంగ్లాండ్ రెండో టెస్టులో కఠినమైన ఎడ్జ్‌బాస్టన్ పిచ్‌పై భారత కెప్టెన్ శుభ్‌మన్ గ్, ఓపెనర్ యశస్వి జైస్వాల్ అద్భుతంగా ఆడారని క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. యశస్వి కొద్దిలో సెంచరీని చేజార్చుకోగా.. గిల్ మాత్రం వరుసగా డబుల్ సెంచరీ సాధించాడు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న మైదానంలో వీరిద్దరూ పట్టుదల ప్రదర్శించడం అభినందనీయమని సచిన్ కొనియాడాడు. యశస్వి జైస్వాల్ తొలి బంతి నుంచే తన ఉద్దేశాన్ని చాటి చెప్పాడు. పాజిటివ్, ఫియర్ లెస్, స్మార్ట్, అగ్రెసివ్ క్రికెట్ ఆడాడు. కొద్దిలో సెంచరీ మిస్ అయినా అతడి ఇన్నింగ్స్ మాత్రం సూపర్. ఇక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూల్‌గా ఉంటూ ఒత్తిడిలోనూ ఏకాగ్రత కోల్పోకుండా అద్భుతమైన డిఫెన్స్‌తో ద్విశతకం బాదాడు. కుర్రాళ్లు.. క్లాసిక్ ఆటతో అదరగొట్టారని సచిన్ ప్రశంసించాడు.

## మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీ.. రెండో స్థానంలో టెక్సాస్ సూపర్ కింగ్స్

అమెరికాలో జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో టెక్సాస్ సూపర్ కింగ్స్ రెండో స్థానంలోకి దూసుకొచ్చింది. వాషింగ్టన్ ఫ్రీడమ్‌పై టెక్సాస్ 43 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. వాషింగ్టన్ ఫ్రీడమ్ – టెక్సాస్ మధ్య గురువారం జరిగిన మ్యాచ్‌ను వర్షం కారణంగా ఐదు ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన టెక్సాస్ 5 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 87 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో వాషింగ్టన్ ఐదు ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 44 పరుగులే చేయగలిగింది. ఇప్పటికే ఇరు జట్లూ ప్లేఆఫ్స్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. టెక్సాస్ (12 పాయింట్లు), వాషింగ్టన్ (12 పాయింట్లు), శాన్ ఫ్రాన్సిస్కో (12 పాయింట్లు) ఎనిమిదేసి మ్యాచులు ఆడేశాయి. నెట్ రన్‌రేట్ ప్రకారం శాన్ ఫ్రాన్సిస్కో (1.722) కంటే కాస్త తక్కువగా ఉండటంతో టెక్సాస్ (1.694) రెండో స్థానానికి పరిమితమైంది.

**చెలరేగిన శుభమ్ రంజనె, డొనోవన్**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టెక్సాస్‌కు రెండో బంతికే షాక్ తగిలింది. మార్కస్ స్టాయినిస్ (2)ను సౌరభ్ నేత్రావల్కర్ ఔట్ చేశాడు. ఆ తర్వాత మరో ఓపెనర్ డారిల్ మిచెల్ (6) రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగాడు. మొదటి నుంచి దూకుడుగా ఆడేసిన శుభమ్ రంజనె (39 నాటౌట్: 14 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు)కు డొనోవన్ ఫెర్రీరా (37 నాటౌట్) జత కలిశాడు. వీరిద్దరూ ఆకాశమే హద్దుగా చెలరేగారు. వాషింగ్టన్ బౌలర్ మిచెల్ ఓవెన్ వేసిన ఆఖరి ఓవర్ (5 వది)లో ఫెర్రీరా సిక్సుల వర్షం కురిపించాడు. నాలుగు సిక్స్‌ల తో సహా 28 పరుగులు రాబట్టాడు. అంతకుముందు నాలుగో ఓవర్లోనూ టెక్సాస్‌కు 25 పరుగులు వచ్చాయి. తొలి మూడు ఓవర్లలో 34 పరుగులే ఇచ్చిన వాషింగ్టన్.. ఆఖరి రెండు ఓవర్లలో ఏకంగా 54 పరుగులు ఇవ్వడం గమనార్హం.

## పెళ్లయిన పదిరోజులకే..

**రోడ్డు ప్రమాదంలో ఫుట్‌బాల్ స్టార్ ప్లేయర్ మృతి**



పెళ్లయిన పది రోజులకే పోర్చుగీస్ సాకర్ స్టార్ డియోగో జోటా స్పెయిన్‌లోని జమోరా ప్రావిన్స్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతడు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురవడంతో డియోగో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ప్రమాదంలో జోటా సోదరుడు ఆండ్రే ఫిలెపి కూడా ప్రాణాలు కోల్పోయాడు.

లంబోర్గిని కారులో ప్రయాణిస్తున్న డియోగో జోటా, ఆండ్రే ఫిలెపి ఓ వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వారి లంబోర్గిని కారు టైరు పేలిపోయింది. దాంతో కారు అదుపు తప్పి పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరాగాయి. ఈ ప్రమాదంలో కారు బాగా కాలిపోవడంతో లోపల ఉన్న ఇద్దరూ అక్కడికక్కడే మరణించారని వైద్యులు నిర్ధారించారు. కాగా, డియోగోకు పది రోజుల క్రితమే వివాహం అయింది.

ఎంతో కాలం నుంచి డేటింగ్ చేస్తున్న ప్రేయసి రూటే కార్డెసోను డియోగో వివాహం చేసుకున్నాడు. వీరిద్దరికీ పెళ్లికి ముందే ముగ్గురు పిల్లలు ఉన్నారు. పెళ్లి జరిగిన పది రోజులకే అతడు మరణించడంపై పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ ప్రమదంలో మరణించిన డియోగో సోదరుడు ఆండ్రే కూడా ఫుట్‌బాల్ క్రీడాకారుడే. ఈ ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. డియోగో ప్రస్తుతం ప్రఖ్యాత లివర్‌పూల్ క్లబ్‌కు ఆడుతున్నాడు.

## అనుకున్నదాని కన్నా తక్కువే

**- భరణంపై షమీ భార్య హసీన్**

కోల్‌కతా హై కోర్టు తమకు మంజూరు చేసిన భరణం తాము ఆశించిన దానికన్నా తక్కువేనని టీమిండియా పేస్ బౌలర్ మహ్మద్ షమీ భార్య హసీన్ జహాన్ అన్నారు. విడిగా ఉంటోన్న భార్య, కుమార్తె సంరక్షణ కోసం నెలకు రూ.4 లక్షలను భరణం కింద చెల్లించాలని భారత పేసర్ మహ్మద్ షమీకి కోల్‌కతా హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో రూ. 1.5 లక్షలు భార్య హసీన్ జహాన్ కోసం, రూ.2.5 లక్షలు కుమార్తె కోసం వెచ్చించేందుకు చెల్లించాలని పేర్కొంది. ఈ అంశంపై షమీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అయితే హసీన్ మాత్రం ఇది తక్కువేనంటున్నారు. సుదీర్ఘంగా మేం చేసిన పోరాటానికి ఇప్పుడు విజయం దక్కింది. ఇప్పుడు నా కుమార్తెకు మంచి విద్యను అందించగలను. ఆమె జీవితాన్ని సాఫీగా ముందు కు తీసుకెళ్లగలను. అయితే, షమీ స్థాయి, అతడి జీవన విధానం, సంపాదన చూస్తే ఈ భరణం చాలా తక్కువే. అందుకే దాంతో అస్సలు పోల్చకూడదు. ఏడేళ్ల కిందటే మేం అతడి నుంచి నెలకు రూ.10 లక్షల వరకు ఇప్పించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశాం. అప్పటినుంచి అతడి ఆదాయం, ఖర్చులు కూడా పెరిగాయి. షమీ ఎలా తన జీవితాన్ని గడుపుతున్నారో.. నేనూ. నా కుమార్తె కూడా అదే స్థాయిని కొనసాగించే హక్కు ఉందని జహాన్ వెల్లడించారు.

***పెరిగే అవకాశం ఉంది: జహాన్ లాయర్***

హసీన్ జహాన్, ఆమె కుమార్తెకు ఇవి అద్భుతమైన క్షణాలని జహాన్ న్యాయ వాది ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. 2018 నుంచి ఆమె చాలా ఇబ్బందులు పడింది. ఇప్పుడు కోర్టు తీసుకున్న నిర్ణయంతో న్యాయం జరిగింది. జహాన్ ఖర్చుల కోసం రూ. 1.5 లక్షలు, కుమార్తె కోసం రూ.2.5 లక్షల చొప్పున నెలకు చెల్లించాలి. అలాగే కుమార్తెకు ఇంకేమైనా అవసరమైతే షమీ అందించాలి. మధ్యంతర ఉత్తర్వుల్లోని ప్రధాన దరఖాస్తును ట్రయల్ కోర్టు ఆరు నెలల్లో పరిష్క రించాలని హైకోర్టు స్పష్టంచేసింది. ఈ క్రమంలో భరణంపై విచారణ ముగిసేనా టికి ఇప్పుడున్న రూ.4లక్షలను రూ.6లక్షల వరకూ పెంచే అవకాశం లేకపోలేదన్నారు.

# దీపికకు అరుదైన గౌరవం



నటి దీపికా పదుకొణె అరుదైన గౌరవం దక్కించుకున్న తొలి భారతీయ నటిగా నిలిచారు. మోషన్ పిక్చర్స్ విభాగంలో ఆమె 'హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ 2026'కు ఎంపికైనట్టు హాలీవుడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధికారికంగా ప్రకటించింది. హెచ్‌సీసీ తాజాగా వెల్లడించిన జాబితాలో డెమి మూర్, రాచెల్ మెక్ఆడమ్స్, ఎమిలీ బ్లంట్‌వంటి హాలీవుడ్ తారలతోపాటు దీపిక పేరూ ఉండడంతో అభిమానులు ఆనందిస్తున్నారు. వినోదరంగంలో గణనీయమైన కృషి చేసినందుకుగాను ఈ విభాగంలో 35మంది ప్రతిభావంతులను ఎంపిక చేసినట్టు ఛాంబర్ తెలిపింది. నటనతోనే కాకుండా తన స్పీచ్‌లతోనూ దీపికా పదుకొణె ఆకట్టుకుంటుంటారు. 2018లో టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లుయెన్షియల్ పీపుల్' (ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంత మైన వ్యక్తులు) జాబితాలోనూ ఆమె చోటు దక్కించుకున్నారు. అలాగే 2022లో ఫుట్బాల్ ప్రపంచకప్‌ను ఆవిష్కరించి ప్రపంచాన్ని ఆకర్షించారు. 2023లో జరిగిన ఆస్కార్ ప్రదానోత్సవంలో దీపిక 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రంలోని నాటునాటుని ఆడియన్స్‌కు పరిచయంచేశారు.

# ఇప్పుడు.. టైటిల్ మార్చలేం



'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ సినిమాకు సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరించడం, పేరు మార్చుకోవాలని సూచించడం పలు వివాదాలకు దారి తీసింది. అత్యాచార బాధితురాలి నేపథ్యంలో తీసిన సినిమాకు జానకి అనే పేరు పెట్టడాన్ని సెన్సార్ తప్పు పట్టింది. తాజాగా ఈ అంశంపై దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ స్పందించారు. చిత్రం చివరి దశలో ఉన్నందున పేరు మార్చడం కష్టమని అన్నారు. "జానకి అంటే సీతాదేవికి ఉన్న మరోపేరని అందరికీ తెలిసిన విషయమే. కానీ, ఈ పేరును ఎన్నో ప్రాంతాల్లో ఉపయోగిస్తారు. పైగా మేము ఈ సినిమాలో సీతాదేవిని ఎక్కడా కించపరచలేదు. ఎవరి మనోభావాలు దెబ్బతినే సన్నివేశాలు కూడా ఇందులో లేవు. బహుశా సెన్సార్ బోర్డు దీన్ని చూసే దృష్టికోణాన్ని మార్చుకోవాలని కోరుకుంటున్నాను. మేము ప్రస్తుతం దీని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాం. ఈ దశలో పేరు మార్చడం కష్టం" అని దర్శకుడు తెలిపారు. మరోవైపు దీనిపై అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ కూడా స్పందించింది. ఈ సినిమా విషయంలో సెన్సార్ తీరు హాస్యాస్పదంగా ఉందని పేర్కొంది. ఆ పేరును చిత్రంలో ఎన్నో డైలాగుల్లో ఉపయోగిస్తారని ఇప్పుడు మార్చుకోవడం ఎలా కుదురుతుందంటూ సెన్సార్ తీరును ఖండించింది. థ్రిల్లర్ కథాంశంతో 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' రూపొందింది. సత్యం ఎప్పటికైనా విజయం సాధిస్తుందనేది ఉప శీర్షిక. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించారు. ఇందులో జానకిగా అనుపమ కనిపించనున్నారు. లాయర్‌గా ప్రముఖ నటుడు సురేశ్ గోపి నటించారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడంలో జాప్యాన్ని వ్యతిరేకిస్తూ నిర్మాతలు కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

### పాత్రలను పరిచయం చేసిన

# రామాయణ

దర్శకుడు నితీష్ తివారి రామాయణ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమానుంచి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టైటిల్‌గ్లింప్స్‌ని మేకర్స్ గురువారం విడుదల చేశారు. కేవలం బిగ్ స్క్రీన్‌పై మాత్రమే చూడగలిగే కొత్త ఎక్స్‌పీరియన్స్‌ని మేకర్స్ ఈ గ్లింప్స్‌తో ఇచ్చారనడం అతిశయోక్తి కాదు. బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్ రామునిగా, సాయిపల్లవి సీతగా కన్నడ రాకింగ్ స్టార్ యష్ రావణ పాత్రలో అలాగే హనుమాన్ పాత్రలో సన్నీ డియోల్‌ని అనౌన్స్ చేయగా ఇందులో రణబీర్, యష్‌లపై చూపించిన విజువల్స్ అయితే మైండ్ బ్లాకింగ్‌గా ఉన్నాయి. ఇంకా హాలీవుడ్ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మర్, అలాగే ఏఆర్ రెహ్మాన్‌లు ఇచ్చినబీజీఎం అంతర్జాతీయ స్థాయిలో ఉంది. రామునిగా రణబీర్‌ని, రావణునిగా యష్‌ని చూపించిన కొన్ని చిన్న ఫ్రేమ్స్ కొత్త చరిత్రకి నాంది పలికేలా ఉన్నాయి. స్పెషల్ ప్రాజెక్ట్‌పై గ్లింప్స్‌తో అంచనాలు మరో లెవెల్‌కి తీసుకెళ్లారు. బిగ్ స్క్రీన్స్‌పై ఈ సినిమా ఎలా ఉంటుందో తెలియా లంటే మొదటి భాగం కోసం వచ్చే ఏడాది దీపావళి వరకు ఆగక తప్పదు. ఇక ఈ సినిమాని భారీ బడ్జెట్‌తో నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు.



### పవర్'ఫుల్‌గా

# పవన్ టీజర్

పవన్‌కళ్యాణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బిగ్ డే ఎట్టకేలకు వచ్చేసింది. తన కంబ్యాక్ ఇచ్చిన తర్వాత స్టార్ట్ చేసిన స్ట్రెయిట్ చిత్రం "హరిహర వీర మల్లు" అనేక ఒడిదుడుకుల తర్వాత థియే టర్స్‌లో బ్లాస్టింగ్ ట్రీట్ ఇచ్చేందుకు సిద్ధమైంది. ట్రైలర్‌ని మేకర్స్ గ్రాండ్‌గా థియే టర్స్ సహా ఆన్‌లైన్‌లో విడుదల చేసేసారు. ది బెస్ట్ ట్రైలర్ కట్ అంటూ గట్టి హైప్ ఇచ్చిన ట్రైలర్ ఇదే రీతిలో ఉందనిచెప్పాలి. మేకర్స్ చెప్పాలి అనుకున్న కథని అర్జున్ దాస్ పవర్ఫుల్ వాయిస్ ఓవర్‌తో మొదలు పెట్టుకున్న ఈ ట్రైలర్ ఊహించని విజువల్స్ ఇంకా యాక్షన్ ఎలిమెంట్స్‌తో అదిరే లెవెల్లో కనిపిస్తుంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ చాలా కొత్తగా ఇందులో కనిపిస్తున్నారు. తనపై యాక్షన్ బ్లాక్‌లు కూడా మునుపెన్నడూ చూడని మహా విధ్వంసంలా కనిపిస్తున్నాయి. తనపై ఎలివేషన్స్‌గాని ఔరంగ జేబుగా బాబీ డియోల్ కూడా ఊహించని లెవెల్లో అగుపిస్తున్నాడు.

ఇంకా హీరోయిన్ నిధి అగర్వాల్ స్టన్నింగ్‌గా కనిపిస్తుండగా పవన్‌తో సన్నివేశంలో కూడా బాగుంది. ట్రైలర్ లో బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సాగుతున్న పాట ఇంకా లాస్ట్‌లో క్రేజీ విజువల్స్ అదిరే లెవెల్లో కనిపిస్తున్నాయి. ఇన్నేళ్ల నిరీక్షణకు గ్రాండ్ విజువల్ కంయాక్షన్ ట్రీట్‌ని మేకర్స్ జూలై 24న పాన్ ఇండియా లెవెల్లో అందించబోతున్నారని చెప్పవచ్చు. "పవన్ అభిమానులు ఊహించని స్థాయిలో 'హరిహర వీరమల్లు' ట్రైలర్ ఉంది. ఇది పవన్ మొదటి పాన్ ఇండియా సినిమా. పవన్ కూడా ఈ ట్రైలర్‌ను ఏడుసార్లు చూశారు. ఈచిత్రం ప్రేక్షకులకు కనెక్ట్‌అవుతుంది. చరిత్రను గుర్తు చేస్తుంది. 'ఛావా'చూసి ఎంతోమంది భావోద్వేగానికి గురయ్యారు. ఇది కూడా అలాంటి కమర్షియల్ సినిమానే. ఈ క్రెడిట్ మొత్తం దర్శకుడు జ్యోతికృష్ణకే దక్కుతుంది. ఈ చిత్రం ఆయన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తుందని నిర్మాత ఏఎం రత్నం అన్నారు.



### ఓటీటీ స్ట్రీమింగ్‌లో

# థగ్ లైఫ్

కమల్‌హాసన్, మణిరత్నం కాంబోలో థియేటర్లకు వచ్చిన చిత్రం 'థగ్ లైఫ్'. భారీ అంచనాల మధ్యవిడుదలైన సినిమా ఆశించినస్థాయిలో అందుకోలేకపోయింది. ఇప్పుడు సైలెంట్‌గా నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. తెలుగు,తమిళం, మలయాళం,హిందీతోపాటు కన్నడలోనూ ఇది అందుబాటులోకి వచ్చింది. కమల్ సరసన త్రిష నటించిన సినిమాలో శింబు, అభిరామి కీలక పాత్రల్లో కనిపించారు.

కథేంటంటే –రంగరాయ శక్తిరాజు (కమల్ హాసన్) ఓముఠాకి నాయకుడు. అనుకోకుండా జరిగిన కాల్పుల ఘటనలో అమర్ (శింబు) చిన్న వయసులోనే తన తండ్రిని కోల్పోతాడు. తన చెల్లి కూడా దూరమైపోతుంది. దాంతో అందరినీ చేరదీసి, తన కొడుకులా పెంచుతాడు శక్తిరాజు. దూరమైన చెల్లిని కూడా వెతికి తీసుకొస్తానని మాటిస్తాడు. తన తర్వాత ఆ ముఠాకు అమర్‌ను నాయకుడిగా చేస్తాడు. దీనిని ముఠాలోని ఇతర సభ్యులు జీర్ణించుకోలేరు. ఇంతలోనే శక్తిరాజుపై హత్యాయత్నం చోటుచేసుకుంటుంది. అప్పట్నుంచి ముఠాలో అలజడి మొదలవుతుంది. ఇంతకీ శక్తిరాజుపై హత్యాయత్నం చేసింది. ఎవరు? అప్పటి వరకూ తండ్రీ కొడుకుల్లా మెలిగిన శక్తిరాజుకీ, అమర్‌కూ మధ్య వైరం ఎందుకు మొదలవుతుంది? ఈ కథలో ఇంద్రాణి(త్రిష), లక్ష్మి (అభిరామి) ఎవరు? ముఠాలో చివరికి ఎవరు మిగిలారన్నది కథ.

# బార్డర్ 2లో దిల్జిత్ సింగే

'బార్డర్ 2'లో నటుడు దిల్జిత్ దొసాంజే నటించడానికి వీల్లేదంటూ ఇప్పటికే ఆల్ ఇండియా సినీవర్కర్స్ అసోసియేషన్, ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆయన స్థానాన్ని మరో నటుడితో భర్తీ చేయొచ్చని అనుకున్నారు. కానీ, తాను బార్డర్ 2లో భాగమేనని అర్థమయ్యేలా.. దిల్జిత్ సెట్స్‌లోని వీడియోను షేర్ చేశారు. అతడు సెట్స్‌లో నడుస్తూ వస్తోన్న వీడియోను పంచుకున్నారు. దానికి 'బార్డర్ 2' అనే క్యాప్షన్ పెట్టారు. దిల్జిత్‌పై నిషేధం విధించాలంటూ ఎఫ్‌డబ్ల్యూఐసీఈ నిర్మాతలకు లేఖ రాసిన తర్వాత 'బార్డర్ 2' దర్శక నిర్మాతలు ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ అధ్యక్షుడిని సంప్రదించారని.. దిల్జిత్‌ను షూటింగుకు అనుమతించాలని కోరడంతో వారు ఆ ఆర్డర్‌ను ఉపసంహరించుకున్నట్టు బాలీవుడ్ మీడియా పేర్కొంది. అందుకే నటుడు ఆ సినిమాలో భాగమయ్యారని తెలిపింది. ఇక దిల్జిత్ గురించి బార్డర్ 2 నిర్మాతల్లో ఒకరైన అశోక్ మాట్లాడుతూ.. "భవిష్యత్తులో ఆయనను మా సినిమాల్లో తీసుకోం. ఈ విషయాన్ని తెలుపుతూ సమాఖ్యకు లేఖ కూడా ఇచ్చాం. ఈ సినిమాలో పాకిస్థానీ నటీనటులు ఎవరూ లేరు. ఇది భద్రతా దళాలపై రూపొందుతోన్న సినిమా" అని తెలిపారు.

